

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

సోమవారం 16-02-2026 పేజీలు: 13


# శంభో శంకర..

2 లో

- శివాలయాల్లో పోటెత్తిన భక్తులు
- ఆర్కే బీచ్‌లో ఘనంగా మహా కుంభాభిషేకం
- సముద్ర స్నానాలకు భారీగా భక్తుల రాక
- పోలీసుల ముందస్తు చర్యలు




# హార్బర్ ఏసీపీ పోస్టుపై రాజకీయ రచ్చ?

- ప్రభుత్వ అస్థిరతకు ముప్పుగా రాజకీయ జోక్యం
- పోస్టింగ్‌లు, బదిలీలలో ఒత్తిళ్లు
- పోలీసు అధికారి వివేకానంద బదిలీపై విమర్శలు

6 లో





PROCEEDINGS OF THE DIRECTOR GENERAL OF POLICE,
ANDHRA PRADESH, MANGALAGIRI
PRESENT: Sri HARISH KUMAR GUPTA, IPS

Rc.No. [illegible] dt. 11-02-2026

Sub: POLICE – Police Establishment Board – Meeting held on 11-02-2026 – Transfers and Postings of DSP(Civil) – Reg.

Ref: 1) G.O.Ms.No. 108, GA (SC.C) Dept. dt.03-10-2025.
2) PEB Proceedings No. [illegible], dt. 11-02-2026

&&&

The Police Establishment Board, constituted in the G.O 1st read above, met today i.e., on 11-02-2026, and having gone through the records and service particulars of DSP(Civil), recommended the following transfer and posting:-

As per the above recommendation of the Police Establishment Board, the following posting is ordered with immediate effect:-

| Name | Present place | Posted as |
|---|---|---|
| Sri Ch.Vivekananda | SDPO, Srikakulam | On transfer, he is posted as ACP, Harbour, Visakhapatnam City, in the existing vacancy. |

The Superintendent of Police, Srikakulam is requested to relieve the above DSP immediately by making alternate arrangements with instructions to report in his new place of posting and to intimate the date of assumption of charge to Police Headquarters, Mangalagiri.

Director General of Police

To
Sri Ch.Vivekananda, SDPO, Srikakulam
(through the SP, Srikakulam)

Copy to:
DG, V&E and ACB, AP
CP, Visakhapatnam City
Addl.DGP, Intelligence AP
IGP, Personnel, AP
DIG, Visakhapatnam Range, Visakhapatnam
SP, Srikakulam
DTOs, Srikakulam and Visakhapatnam
PAO, AP, Mangalagiri
Accountant General, AP
PS to Principal Secretary to Govt., Home Department, AP
PS to Hon'ble Minister for Home, AP
PS to DGP, AP, Mangalagiri
PA to Addl.DGP(L&O), AP, Mangalagiri
CAO, SC Section, CO
Stock File.



- రాజకీయ వ్యవస్థలో పారదర్శకత లోపం - సుప్రీంకోర్టు, సివిల్ సర్వీసెస్ బోర్డుల ఆదేశాలు బేఖాతర్ - రాజకీయ ప్రభావంతో తీసుకున్న నిర్ణయాలపై విపక్షాల ధ్వజం- బీజేపీ

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

ఆంధ్ర ప్రదేశ్ లో వివిధ ప్రభుత్వ విభాగాలలో పనిచేస్తున్న అధికారుల పోస్టింగ్, బదిలీల విషయంలో రాజకీయ జోక్యం తీవ్రం కావడంతో విమర్శలు వస్తున్నాయి.

## ఎరుకమాంబ అమ్మవారి మహాశివరాత్రి మహోత్సవంలో పాల్గొన్న

- ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




2 పేజీలో

## రుషికొండ తీరంలో విషాదం..

3వ పేజీలో

- మహాశివరాత్రి వేళ సరదా స్నానం ప్రాణం తీసింది
- సముద్రంలో మునిగి బీటెక్ విద్యార్థి మృతి
- మరో యువకుడు ఆస్పత్రిలో చికిత్స
- దర్యాప్తు చేస్తున్న అరిలోవ పోలీసులు



# శంభో శంకర...



**- శివరాత్రి అధాత్మక శోభతో భక్తి పరవశం - శివాలయల్లో పోటెత్తిన భక్తులు - ఆర్కే బీచ్ లో ఘనంగా 41 వ మహా కుంభాభిషేకం - మాజీ కేంద్రమంత్రి సుబ్బరామిరెడ్డి చేతుల మీద గా అభిషేకం - ఆలయాల్లో కిక్కిరేసిన భక్త జనం - మహాశివరాత్రి శివమయం తో విశాఖ - నేడు సముద్ర సాన్నలకు లక్షల్లో భక్తులు రాక - భక్తుల రద్దీతో కట్టుదిట్టమైన భద్రత - ముందస్తు గా పోలీసులు చర్యలు - ఎక్కడెక్కడ డ్రోన్ లతో నిఘా**

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

విశాఖ నగరంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తి పారవశ్యంతో కళకళలాడింది. తెల్లవారు జామున నుంచే నగరంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాలకు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనామస్మరణతో నగరం అంతా ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. నగరంలోని ప్రముఖ శివక్షేత్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.అర్ధరాత్రి లింగోద్భవ పూజలు నిర్వహించగా,ఈశ్వర ఆలయం వద్ద మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం అద్భుతంగా నిర్వహించారు. రామలింగేశ్వర స్వామి ఆలయంలో వేలాది మంది భక్తులు పాల్గొని పాలు,పెరుగు,తేనె, చక్కెర,ఫలరసాలతో శివలింగానికి అభిషేకాలు చేశారు. ఓం నమఃశివాయ నినాదాలతో ఆలయ ప్రాంగణాలు భక్తి లతో హరినమలు మోగాయి. మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక అర్చనలు చేయగా, యువత శివతాండవ స్తోత్రాలు పారాయణం చేశారు. వృద్ధులు రాత్రంతా జాగరణ చేసి భజనలు, కీర్తనలు నిర్వహించారు. భక్తుల రద్దీ కారణంగా ఉదయం నుంచే క్యూలైన్లు పొడవుగా కనిపించాయి. పొట్టేతిన భక్తులు స్వామి దర్శనం కోసం గంటల తరబడి వేచి ఉండగా, ఎక్కడ చూసినా భక్తి ఉత్సాహం స్పష్టంగా కనిపించింది. ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ భక్తి భావంతో పాల్గొన్నారు. భక్తుల అధిక తాకిడి దృష్ట్యా ఆలయ కమిటీలు విస్తృత ఏర్పాట్లు చేశాయి. తాగునీరు, వైద్య శిబిరాలు, ప్రత్యేక క్యూలైన్‌లు, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేశారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత కల్పించి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన విశాఖ నగరం మొత్తం శివమయమై, ప్రతి వీధిలోనూ భక్తి జ్యోతి వెలిగింది. శివనామస్మరణతో నగరం అంతా శివోహం నినాదాలతో మార్మోగి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటింది.

**- మహాశివరాత్రి వేళ శివాలయాల్లో ప్రముఖుల సందడి..**

మహాశివరాత్రి సందర్భంగా విశాఖ నగరంలోని ప్రముఖ శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జామున నుంచే భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పల్లా శ్రీను,గణబాబు, వంశీకృష్ణ యాదవ్, పంచకర్ల రమేష్ బాబు,వెలగపూడి రామకృష్ణ బాబు,గంటా శ్రీనివాసరావు అలాగే వైకాపా ప్రధాన పార్టీ నేతలు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశాఖ తీర ప్రాంతంలో ఉన్న అప్పికొండ శ్రీ సోమేశ్వరస్వామి దేవస్థానంలో ఉదయం నుంచే కోలాహలం నెలకొంది. ప్రజాప్రతినిధులు స్వామివారికి రుద్రాభిషేకాలు, అర్చనలు నిర్వహించి నగర ప్రజల సౌఖ్యసమృద్ధుల కోసం ప్రార్థించారు. ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి వీఐపీ భక్తులకు సమయపాలనతో దర్శన సదుపాయం కల్పించారు. అలాగే శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో కూడా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. ప్రత్యేక అలంకరణలతో ఆలయం శోభాయమానంగా మారగా, పలువురు ఎమ్మెల్యేలు జాగరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులతో కలిసి క్యూలైన్లలో నిలబడి దర్శనం చేసుకోవడం విశేషంగా నిలిచింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాఖ నగర పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

**- ఆర్కే బీచ్ లో41వ మహా కుంభాభిషేకం**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని విశాఖ సాగరతీరంలోని ఆర్కే బీచ్‌లో 41వ మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. కేంద్ర మాజీ మంత్రి టి. సుబ్బరామి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వేలాదిమంది భక్తులు హాజరై శివనామస్మరణలతో స్మరించుకున్నారు. నగరం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు దరిచేరకూడదనే సంకల్పంతో నాలుగు దశాబ్దాల క్రితం ప్రారంభమైన ఈ మహా కుంభాభిషేకం సంప్రదాయం ఈ ఏడాది 41వ సంవత్సరంలోకి ప్రవేశించింది. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా సాగరతీరంలో శివారాధనను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వేదమంత్రాల నడుమ మహా కుంభాభిషేకం జరిగింది. అనంతరం హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. శివలింగానికి పవిత్ర జలాలు, పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించేందుకు భక్తులకు అవకాశం కల్పించారు. టి. సుబ్బరామి రెడ్డి స్వయంగా అభిషేక కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి శివార్చన చేశారు. సాయంత్రం నిర్వహించిన ఆధ్యాత్మిక సభలో ప్రముఖులు పాల్గొని శివతత్వంపై ప్రసంగించారు. భజనలు, శివనామసంకీర్తనలతో సాగరతీరం భక్తిరసంతో నిండిపోయింది. రుద్రాక్షలు, పసుపు తాళ్లు, ప్రసాదాలను ఉచితంగా పంపిణీ చేశారు. భారీగా భక్తులు తరలివచ్చినప్పటికీ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన 41వ మహా కుంభాభిషేకం విశాఖ సాగరతీరాన్ని భక్తి పరవశంలో ముంచెత్తింది.

**- సముద్ర తీరంలో భారీ బందోబస్తు**

శివరాత్రి పండుగ సందర్భంగా ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు విశాఖ అప్పికొండ,యారడా, కోస్టల్ బ్యాటరీ నుంచి భీమిలి బీచ్ వరకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.సోమవారం ఉదయం సముద్రపు స్నానాలు కావడంతో పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. సముద్రపు స్నానాల కోసం భారీ ఎత్తున ప్రజలు విశాఖ తీర ప్రాంతానికి తరలివచ్చే అవకాశం ఉండడంతో నగర సిపి డాక్టర్ శంఖబత్ర బాగ్చి ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో బీచ్ లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎక్కువ జనాలు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా వీరితోపాటు జేబు దొంగలు కూడా కలిసిపోయి తమ చేతి వాటాన్ని ప్రదర్శించే అవకాశం ఉంది. దీంతో పోలీసులు తీర ప్రాంతంలోని అన్నిచోట్ల అక్కడికక్కడ పోలీసులను ఏర్పాటు చేయనున్నారు. ఎక్కువగా కోస్టల్ బ్యాటరీ నుంచి ఆర్కే బీచ్ అలాగే పార్క్ హోటల్ బీచ్ తీరం వరకు జన సందడి ఎక్కువగా ఉంటుంది.జనాలు తెల్లవారు మూడు గంటల నుంచి సాయంత్రం మూడు నాలుగు గంటల వరకు బీచ్ తీరంలోనే గడుపుతారు. సుమారుగా లక్షకు పైగానే ప్రజలు సముద్ర స్నానానికి వచ్చే అవకాశం ఉంది. ఈసారి జరిగే శివ రాత్రి ఉత్సవాలలో భాగంగా పలు ఆలయ కమిటీలో నిర్వహించే కార్యక్రమాల సందర్భంగా కూడా ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేవిధంగా పోలీసులు తగు చర్యలు తీసుకుంటున్నారు. నగరంలోని కొన్ని కీలక ప్రాంతాలపై దృష్టి సారించారు.పోలీసు డ్రోన్ కెమెరాల నిఘాతో మరింత పట్టిష్టం చేశారు. గత ఏడాది కంటే ఈ ఏడాది శివరాత్రి సందర్భంగా సముద్ర స్నానానికి వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. పోలీసులు కూడా అదే స్థాయిలో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. బీచ్ తీర ప్రాంతాల్లో ఎక్కడికక్కడ పోలీసుల పహారాఉంటుంది.అలాగే గజ ఈతగాళ్లు కూడా ఎక్కడకక్కడ ఉంటారు. ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించి ఆ సమస్య పరిష్కరించేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారు.జిల్లా యంత్రాంగం కూడా సముద్రపు స్నానాల సమయంలో వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ప్రభుత్వ యంత్రాంగంతో పాటు కొన్ని ప్రైవేటు సంస్థలు కూడా ముందుకు వచ్చి సముద్ర స్నానానికి వచ్చే భక్తులకు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధమవుతున్నారు.

## ఎరుకమాంబ అమ్మవారి మహాశివరాత్రి మహోత్సవంలో పాల్గొన్న : ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** దొండపర్తి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ఎరుకమాంబ అమ్మవారి మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే వంశీ గారికి స్థానిక ఆలయ పెద్దలు, కూటమి శ్రేణులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారి గర్భాలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదములు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈ ఓ సురేష్ బాబు, స్థానిక కార్పొరేటర్లు లీలావతి శ్రీనివాస్ గారు, శ్రీ వీరారావు (బుజ్జి గారు ) స్థానిక కూటమి నేతలు పెద్దలు శ్రీ జగదీష్ గారు, కూటమి వార్డు అధ్యక్షులు శ్రీమతి నాగమణి గారు సత్యనారాయణ రెడ్డి గారు, గోవింద్ గారు, ఈశ్వర్ గారు, కూటమి నేతలు మహేష్ గారు , పెద్ద రాజుగారు, సతీష్ గారు, లలిత గారు, నాయుడు గారు , రమేశ్ గారు, లక్ష్మణ్ గారు ,రాజేష్ గారు , గణేష్ గారు, గోవింద్ గారు,, రాజు గారు, పాల్గొన్నారు.

## గుడిలోవ ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

**: గంటా**



**ఆనందపురం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** సింహాచలం, అనంత పద్మనాభ స్వామి, గుడిలోవ ఆలయాలు సర్క్యూట్ గా టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేసే ఆలోచన ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం గుడిలోవలోని ప్రాచీన శివాలయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆయన దర్శించుకున్నారు. రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. గుడిలోవ రంగనాథస్వామి, శివాలయం పరిసరాలను అభివృద్ధి చేసి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. 2014- 19 లో తాను మంత్రిగా ఉన్నప్పుడు ఆలయానికి ఘాట్ రోడ్డు నిర్మించామని పేర్కొన్నారు. అంతకుముందు గుడిలోవలో ఏర్పాటు చేసిన వీధి దీపాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఈపీడీఎల్ ఈఈ సింహాచలం నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాత్రాజు అప్పారావు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, బి.ఆర్.బి. నాయుడు, లొడగల వెంకట్రావు, గంధ్రెడ్డి సోమినాయుడు, చందవరపు కుమార్, కె. శ్రీకాంత్ రాజు, మహంతి శివాజీ, బమ్మిడి ఉమ, అప్పల రాము, బంటు చిన్న, తమ్మిన అప్పలరాజు, బలిరెడ్డి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# రుషికొండ తీరంలో విషాదం...

➤ మహాశివరాత్రి వేళ సరదా స్నానం ప్రాణం తీసింది ➤ సముద్రంలో మునిగి బీటెక్ విద్యార్థి మృతి ➤ మరో యువకుడు ఆస్పత్రిలో చికిత్స ➤ దర్యాప్తు చేస్తున్న అరిలోవ పోలీసులు




**మధురవాడ, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సరదాగా గడపాలని స్నేహితులతో కలిసి రుషికొండ తీరానికి వచ్చిన బీటెక్ విద్యార్థి సముద్ర అలల బారిన పడి ప్రాణాలు కోల్పోయిన ఘటన ఋషి కొండ బీచ్ లో విషాదాన్ని నింపింది. అప్రమత్తంగా స్పందించిన లైఫ్ గార్డులు ఇద్దరిని బయటకు తీసినప్పటికీ, ఒకరి ప్రాణాలు కాపాడలేకపోయారు. రుషికొండ సమీపంలోని రెడ్ సన్ బ్లూ రిసార్ట్ సమీప తీర ప్రాంతంలో ఆదివారం ఉదయం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.అరిలోవ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తూర్పుగోదావరి జిల్లా కాకినాడ కు చెందిన అరవింద్ (21) అనే బీటెక్ విద్యార్థి తన స్నేహితులు ఆరుగురితో కలిసి బీచ్‌కువె.

# అప్పన్న సన్నిధిలో సుప్రీంకోర్టు జస్టిస్ సంజయ్ కరోల్

– ఘన స్వాగతం పలికిన దేవస్థాన ఈవో జె. వెంకటరావు.



**సింహాచలం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్ ఆదివారం సింహాచల క్షేత్రాన్ని సందర్శించి, శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి జె. వెంకట్రావు, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె తిరుమలేశ్వరరావు ,వేద పండితులు నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ 'పూర్ణకుంభం'తో ఘనంగా స్వాగతం పలికారు.తొలుత స్వామివారి కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు.అనంతరం బేడా మండపం గుండా వెళ్లి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు నాదస్వరాల నడుమ వారికి వేద ఆశీర్వచనం అందజేశారు.

# నార్త్ జోన్ అభివృద్ధి పనులకు శ్రీకారం

: నగర మేయర్ పీలా శ్రీనివాసరావు




**విశాఖపట్నం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో అన్ని జోన్ ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన జీవీఎంసీ నార్త్ జోన్ పరిధిలోని మాధవధార మారియట్ హోటల్ జంక్షన్ ఎన్ జి జి వో ఎస్ కాలనీ, నరసింహనగర్, ఏ ఎస్ ఆర్ నగర్, సీతమ్మధార గిరి ప్రదర్శన రోడ్డు తదితర ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులకు జీవీఎంసీ నుండి సుమారు రూ.30.90 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి. విష్ణుకుమార్ రాజు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ 2026 – 27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో విశాఖ నగరాన్ని ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేసేందుకు భారీ స్థాయిలో నిధులు కేటాయించారని, అలాగే 530 పైగా ప్రధాన ప్రాజెక్టులు, 15 కోట్లతో మెట్రో రైలు, అలాగే అన్ని వర్గాలకు సంక్షేమానికి భారీ స్థాయిలో నిధులు కేటాయింపు జరిగిందని తెలిపారు. విశాఖ నార్త్ జోన్ అభివృద్ధికి శాసనసభ్యులు నిరంతరం కృషి చేస్తున్నారని అలాగే సుమారు 30 కోట్ల రూపాయలతో సీతమ్మధార గిరి ప్రదర్శన రోడ్డు అభివృద్ధికి, మారియట్ హోటల్ జంక్షన్ నుండి ఎన్ జి జి ఓ కాలనీ వరకు, నరసింహ నగర్ జంక్షన్, ఏ ఎస్ ఆర్ నగర్ తదితర ప్రాంతాలలో వి ఆర్ సి సి ఎస్ డబ్ల్యు కాలువలు, కల్వర్టు స్లాబ్, ఫుట్ పాత్ టైల్స్, తారు రోడ్డు నిర్మాణాలు మొదలైన పనులకు శంకుస్థాపన చేశామన్నారు. అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రపంచ స్థాయిన సుమారు 30 కోట్ల రూపాయలతో నార్త్ జోన్ అభివృద్ధికి నేడు శ్రీకారం చుట్టామని అలాగే ఉత్తర నియోజకవర్గం లో పేద ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో సుమారు 28 వేల కోట్లు విశాఖ నగరానికి కేటాయింపు చేయడమైనదన్నారు. డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పట్టాభిరామ్, బిజెపి ఫ్లోర్ లీడర్ 48వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత, కార్పొరేటర్లు అల్లు శంకర్, వి. ప్రసాద్, అనిల్ కుమార్ రాజు,రెయ్యి వెంకటరమణ, జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు ప్రవీణ్, కార్యనిర్వహక ఇంజనీరు పద్మావతి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ భరణి, ఇతర నాయకులు నజీర్, ఉషా కిరణ్, సురేష్ బాబు, శ్యామల దీపికా తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణలతో మార్మోగిన శైవలయాలు

– పుణ్యగిరి మరియు సన్యాసేస్వర స్వామి ఆలయాలకు భక్తుల తాకిడి – ఏర్పాట్లపై భక్తుల సంతృప్తి



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన పుణ్యగిరి సైవక్షేత్రం, సన్యాసయ్య పాలెం లో గల సన్యాసేశ్వర స్వామి దేవాలయాలతో పాటు మండలంలోని కొత్తూరు శివాలయం మరియు పెద్దవీధి శివాలయాలు శివనామ స్మరణలతో మార్మోగాయి. ఆదివారం వేకువజాము నుండే శివాలయాల వద్ద భక్తులు బారులు తీరారు. పట్టణంలోని పుణ్యగిరి ఉమా కోటిలింగేశ్వర స్వామి ఆలయం, మండలంలోని ధర్మవరం వద్ద సన్యాసయ్య పాలెంలో గల సన్యాసిస్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ ఆలయాలకు వెళ్లేందుకు ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కావడంతో ఈ ఏడాది భక్తుల తాకిడి విపరీతంగా పెరిగిందని చెప్పాలి. ఉదయం 9 గంటల తర్వాత భక్తుల తాకిడి పెరగడంతో టికెట్ కౌంటర్ వద్ద, దార గంగమ్మ లోవ, కోటిలింగాల రేవు, పుట్టుధార మొదలగు ప్రాంతాల్లో భక్తులు క్యూలైన్లో వేచి ఉండాల్సి వచ్చింది. దర్శనం చేసుకున్న భక్తులు కొండ దిగేందుకు వేరే మార్గం ఏర్పాటు చేయడంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి నాగేంద్ర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కొండపైన చంద్రభారతి బాబా ఆశ్రమంలో శ్రీ మాత అన్నపూర్ణేశ్వరి దేవి అన్నదాన సత్రంలో వేలమంది భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు. కొండ దిగువ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తొలిరోజే 50 వేలకు మించి భక్తులు వచ్చారని అంచనా కొట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి భక్తులకు వైద్య పరీక్షలు చేసి మందులను కూడా అందించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా సీఐ వి నారాయణమూర్తి నిరంతరం ప్రత్యేక గస్తీని నిర్వహిస్తూ యాత్రికులకు ఇబ్బందులు లేకుండా చూశారు.

# సింహగిరిపై మల్టీ లెవల్ కార్ పార్కింగ్‌కు శ్రీకారం

– పాదాలమ్మ గుడి సమీపంలో స్థల పరిశీలన – భక్తుల వాహన సౌకర్యాల మెరుగుదలకై దేవస్థానం చర్యలు



**సింహాచలం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** సింహాద్రిఅప్పన్న కొండపై పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తుల సౌకర్యార్థం అత్యాధునిక మల్టీ లెవల్ కార్ పార్కింగ్ నిర్మాణానికి దేవస్థానం కీలక అడుగు వేసింది.పాదాలమ్మ గుడి సమీపంలోని ఖాళీ స్థలాన్ని ఆలయ ఈఓ జె. వెంకట్రావు ఇంజనీరింగ్ బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సింహాద్రి అప్పన్న ను దర్శించుకునేందుకు ప్రతిరోజూ వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు. ముఖ్యంగా పండుగలు, వారాంతాల్లో వాహనాల రద్దీ తీవ్రంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో కొండపై పార్కింగ్ సమస్య పరిష్కారానికి మల్టీ లెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని దేవస్థానం నిర్ణయించింది. ఆదివారం ఆలయ కార్యనిర్వహణాధికారి జె. వెంకట్రావు, ఇంజనీరింగ్ అధికారులు మరియు కన్సల్టెంట్లతో కలిసి పాదాలమ్మ గుడి ఆవరణలోని ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. అందుబాటులో ఉన్న స్థలంలో గరిష్టంగా ఎన్ని వాహనాలు పార్క్ చేయగలమనే అంశంపై సాంకేతిక నిపుణులతో చర్చించారు. స్థల లభ్యతను బట్టి ఆధునిక సదుపాయాలతో మల్టీ లెవల్ పార్కింగ్ నిర్మాణానికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని ఈఓ ఆదేశించారు.వాహనాల నిలుపుదలకు ఇబ్బంది లేకుండా క్రమబద్ధమైన పార్కింగ్ వ్యవస్థను అందుబాటులోకి తేవడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ పరిశీలనలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఇన్‌చార్జ్) డి.వి.ఎస్. రామరాజు, అసిస్టెంట్ ఇంజనీర్ రవిరాజు, దేవస్థాన ఇంజనీరింగ్ సిబ్బంది మరియు సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. త్వరలోనే ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేసి తదుపరి చర్యలు చేపడతామని ఈఓ జె. వెంకట్రావు వెల్లడించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే దేవస్థానం లక్ష్యమని పేర్కొన్నారు.




## నేడు పి జి ఆర్ ఎస్, రెవెన్యూ క్లినిక్ రద్దు



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** మహా శివరాత్రి పండుగ సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 16 తేదీ సోమవారమును ఐచ్చిక సెలవుదినముగా ప్రకటించిన సందర్బంగా నేడు సోమవారం కలెక్టరేట్ తో పాటు జిల్లాలో అన్ని డివిజన్, మండల స్థాయిలలో జరుగు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్), రెవెన్యూ క్లినిక్ లు నిర్వహించబడదని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఆవ సోమవారం పంచాయతీలో సిసి రోడ్డుకు శంకుస్థాపన



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ యలమంచిలి నియోజకవర్గం ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆశీస్సులుతో అచ్చుతాపురం మండలం ఆవ సోమవరం గ్రామం లో పాల సెంటర్ దగ్గర నుండి నీరుకొండ కృష్ణ పాకలు వరకు సుమారు ఐదు లక్షలు రూపాయలు నిధులుతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి పని ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోలా మహేష్ మాజీ ఏం పి టి సి కోలా నాగేశ్వరరావు మాజీ ఏం పి టి సి శిరసపల్లి రమణ ఆవ రాజాం వైస్ ప్రెసిడెంట్ పిల్లి సత్తిబాబు తెలుగుదేశం పార్టీ యువనాయకుడు తుమ్మల దుర్గారావు, టీడీపి సీనియర్ నాయకులు ఈత నర్సింగరావు, నీరుకొండ ఈశ్వరరావు,నీరుకొండ వెంకట రమణ (శివమణి) ముత్యాలు అప్పలకొండ, ఈత రమేష్, పాలిశెట్టి నాగరాజు, నీరుకొండ అప్పలరాజు(సింగన్న) మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో భక్తులతో పోటెత్తిన శైవ క్షేత్రాలు

**– తెల్లవారుజాము నుండి శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు,పూజలు**



**మాకవరపాలెం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని పైడిపాల, వామలింగేశ్వరస్వామి ఆలయం, పి. పి. అగ్రహారం శివాలయం, పాపయ్య పాలెం వద్ద గల దారకొండ లో వెలసిన పలు శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండే శివలింగాలకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. పాపయ్య పాలెం ఆలయానికి వచ్చే భక్తులకు భారీ అన్నసమరాధన ఏర్పాటు చేశారు.భారీగా తరలి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# మహాశివరాత్రి పర్వదినం

**– భక్తులతో శివాలయాలు రద్దీ**



**మునగపాక, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** మండలంలో పలు గ్రామాలలో మహాశివరాత్రి సందర్బంగా శివాలయాలు భక్తులతో జనసముద్రంగా కనిపించాయి, నాగులపల్లి,ఒంపోలు లో అతి పురాతనమైన శివాలయం,లో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ, మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్,మునగపాక కాశి విశ్వేశ్వర ఆలయం, లో, అనకాపల్లి పార్లమెంట్ వైసిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్,వాడ్రాపల్లి దక్షిణేశ్వరాలయం,లో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరుశురాం, జనసేన నాయకులు కొయిలాడ దశావతారం, సూరిశెట్టి శివాజీ, ట్రష్టి సూరిశెట్టి పరమేశ్వరరావు,వెంకటాపురం నీలకంఠేశ్వర స్వామి ఆలయం లో సర్పంచ్ సుందరపు తాతాజీ, మాజీ సర్పంచ్ సుందరపు కనక అప్పారావు,, టి సిరస పల్లి వీరభద్ర స్వామి ఆలయం, లో సర్పంచ్ మద్దాల నాగప్పారావు, ఎంపీటీసీ మద్దాల వీరి నాయుడు,తిమ్మరాజుపేట లో తయంబేశ్వరుడు ఆలయం రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ బిమిశెట్టి మంగళలక్ష్మి కృష్ణారావు, ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, మేలు పాక శివాలయంలో సర్పంచ్ అయినంపూడి భాస్కర్, మాజీ సర్పంచ్ కర్రి నాగేశ్వరరావు, వైసీపీ నాయకుల గుంట్ల అప్పారావు, ప్రతి గ్రామంలోనూ శివాలయంలో భక్తులతో కళకళలాడాయి, అనంతరం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన, సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలతో మహాశివరాత్రి జాగరాలు నిర్వహించారు, మండలంలో రాత్రి జాగరణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఎస్సై పి ప్రసాదరావు పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు

## కళ్యాణపులోవ ఉత్సవాలకు భారీగా తరలివచ్చిన భక్తులు

**– ఏర్పాట్లు సూపర్ గా ఉన్నాయని కితాబు**





**రావికమతం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** మండలంలో చీమలపాడు పంచాయతీ కళ్యాణపు లోవ పోతురాజు బాబు ఆలయ ఉత్సవాలకు ఆదివారం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్నానాలు ఆచరించే రిజర్వాయర్ వద్ద, పోతురాజు బాబు ఆలయం పెద్దింటి అమ్మవారి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. ఉచిత దర్శనమునకు సమానంగా 50 రూపాయల శీఘ్ర దర్శనానికి భక్తులు ముందుకు రావడం అధికారులకు ఆశ్చర్యాన్ని కలిగించింది. రిజర్వాయర్ లో ఉన్న 9 స్నానాల ఘాట్ లలో పుణ్య స్థానాలు చేసే భక్తులతో కిటకిటలాడేయి. మహిళలు బట్టలు మార్చుకోవడానికి ఏర్పాటుచేసిన తాత్కాలిక షెడ్లు సరిపడలేదు. ఇక్కడ ఎటువంటి ప్రమాదం చోటు గజ ఈతగాళు పహారా కాసారు. సీసీ కెమెరాలతో పోలీసులు మెగా ఏర్పాటు చేయడంతో పాటు కంట్రోల్ రూమ్ నిర్వహించి ఎటువంటి తొక్కిసలాట చోరీలు జరగకుండా జాగ్రత్త పడ్డారు. ఉదయం 9 గంటల నుంచి ఇక్కడ ఏర్పాటు చేసిన 28 కౌంటర్లో అన్నప్రసాధం పంపిణీ చేశారు. డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ, ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో త్రాగునీరు పంపిణీ చేశారు. కొత్తకోట పిహెచ్సి వైద్యాధికారిణి సురేఖ ఆధ్వర్యంలో నాలుగు చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు. అనకాపల్లి డిఎస్పి శ్రావణి స్వయంగా ఇక్కడ బస చేసి పోలీసులకు తగు సూచనలు చేశారు. వేలాదిమంది భక్తులు బస్సులు, ద్విచక్ర వాహనాలు కార్లలోను తరలివచ్చినప్పటికీ దొండపూడి నుంచి ఆలయం వరకు ఉన్న ఎనిమిది కిలోమీటర్ల రహదారిలో ట్రాఫిక్ కు అంతరాయం కలగలేదు. నెలరోజులు ముందుగా డిఎస్పి శ్రావణి ఆదేశాల మేరకు కొత్తకోట సిఐ కోటేశ్వరరావు ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై చేసిన వ్యూహరచన సత్ఫలితాలు ఇచ్చింది. ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు వారం రోజులుగా ఇక్కడ బస చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కొత్తగా రహదారులు నిర్మించారు. ద్విచక్ర వాహనాలకు బస్సులకు కారులకు వేర్వేరుగా పార్కింగ్ స్థలాలు ఏర్పాటుకు రూపకల్పన చేశారు. ఎంపీ సీఎం రమేష్, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు , స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి పూర్ణకుంభంతో దేవాదాయ ధర్మదాయ శాఖ ఈవో సత్యనారాయణమూర్తి మూర్తి ఆహ్వానం పలికారు.. జిల్లా ఎండోమెంట్ శాఖ అధికారిని సుధారాణి ఆలయం వద్ద ఉండి భక్తులకు అసౌకర్యం కలకొండ అవసరమైన చర్యలు తీసుకున్నారు. మండలానికి చెందిన టిడిపి పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు క్రియాశీలక సభ్యులు, మండల పరిషత్ రెవెన్యూ, ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ అధికారులు, పోలీసులు భక్తులకు అవసరమైన సూచనలు ఇచ్చారు.

## బోగాలింగాశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** మహా శివ రాత్రి పర్వదిన సందర్బంగా గవరపాలెం బోగాలింగాశ్వర స్వామి గుడి కి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దర్శనం చేసుకున్నారు. ఈ సందర్బంగా కమిటీ సభ్యులు రామకృష్ణ ని పూర్ణకుంభం తో మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. కమిటీ సభ్యులు సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎస్ఎఫ్ఎస్ సత్యనారాయణ , ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# రామతీర్థానికి పోటెత్తిన భక్తజనం

## – తెల్లవారు జామునుంచే ఆలయ ప్రాంగణం కిటకిటా – జైశ్రీరామ్ నినాదంతో మార్మోగిన రామతీర్థం



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం రామతీర్థానికి భక్తజనం ఆదివారం పోటెత్తారు. తెల్లవారుజామున నుంచే ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులు ముందుగా రామస్వామిని దర్శించుకుని అనంతరం క్షేత్ర పాలకులు ఉమాసదాశివ స్వామిని దర్శించుకున్నారు.రామతీర్థం నీలాచలం కొండపై కొలువుదీరిన కోదండరాముడ్ని కూడా భక్తులు దర్శించుకున్నారు. 16వ శతాబ్దంలో అప్పటి విజయనగరం మహారాజు సీతారామచంద్ర గజపతిరాజు ఈ ఆలయాన్ని నిర్మించారు. ఇక్కడ ఏకశిలతో ఏర్పడిన పెద్ద బోడికొండ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ కొండపై శ్రీ కోదండ రాముడి ఆలయం ఉంటుంది. ఇక్కడే సీతారాములు నడయాడిన ఆనవాళ్లు ఉన్నాయంటారు స్థానికులు. ప్రతి శివరాత్రి రోజున ఇక్కడ మూడు రోజుల పాటు జాతర నిర్వహిస్తారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిస్సా నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అయితే, వైష్ణవ కేత్రం అయిన రామతీర్థంలో శివరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. రామతీర్థం ఆలయ నిర్మాణం జరిగిన కాలంలో విజయనగరం సంస్థానం వారు పూసపాటిరేగ వద్ద గల కుమిలి ప్రాంతాన్ని రాజధానిగా చేసుకొని పరిపాలన చేసేవారు. అక్కడ నుంచి ప్రతి శివరాత్రి రోజున అప్పటి సంస్థాన మహారాజుల కుటుంబం రామతీర్థానికి వచ్చి శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనేవారు. సంస్థాన రాజ కుటుంబంతో పాటు ఆ ప్రాంతంలో అధికంగా ఉండే తీర ప్రాంత మత్స్యకారులు కూడా వారి వెంట వచ్చి శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం ఆనవాయితీగా వస్తోంది. ఇక అప్పటి నుంచి కూడా సాధారణ భక్తులతో పాటు ప్రతి శివరాత్రి రోజున పూసపాటిరేగ ప్రాంతంలో ఉన్న మత్స్యకారులు ప్రతి శివరాత్రికి మేళతాళాలతో రామతీర్థం చేరుకుంటారు. అక్కడ శ్రీ రామస్వామివారిని దర్శించుకొని, ప్రక్కనే ఉన్న క్షేత్రపాలకుడైన శ్రీ ఉమా సదా శివస్వామిని దర్శించుకుంటారు. ఆ తర్వాత ఆ రాత్రంతా శ్రీరామస్వామి, శివ నామస్మరణ చేస్తూ రాత్రంతా జాగారం చేస్తారు. మరుసటి రోజు వేకువజామునే రామతీర్థం స్వామివారి కోనేటిలో శుద్ధ స్నానమాచరించి, శివకేశవలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. దర్శినకోసం దీర్ఘ క్యూలైన్లు కనిపించాయి. దేవస్థానం అధికారులు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించారు. తాగునీరు, ప్రసాదాల పంపిణీ తో పాటు, 186 మందితో భోగాపురం సిఐ జి రామకృష్ణ, ఎస్ఐ బి గణేష్ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేశారు. కల్యాణ మండపం గ్రౌండ్ లో భక్తులకు ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేసి అందించారు. విజయనగరం, శ్రీకాకుళం బస్ డిపోల నుంచి ఆర్టీసీ బస్సులు నడిపారు. కోనేరులో స్నానం ఆచరించే భక్తులకు ప్రమాదం జరగకుండా గజఈతగాలను ఏర్పాటు చేశారు. వైద్యశాఖ ఆలయ ప్రాంగణంలో వైద్యశిబిరాలను ఏర్పాటు చేసింది. మూడు రోజులు పాటు నిర్వహించనున్న శివరాత్రి ఉత్సవాలకు 5 లక్షలు మంది వస్తారని దేవాదాయ శాఖ అంచనా.






# తెర్లాంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**తెర్లాం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినానన పురస్కరించుకొని మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం పలు శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. కాగా చిన పాలవలస నెమలం ఆమెటి కూనాయా వలస ఎంఆర్ అగ్రహారం వెలగవలస తదితర గ్రామాల్లో వెలసిన శివాలయాలు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడం పట్ల పోలీసులు తగిన బందోబస్తు ఏర్పాటు చేసి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తులు ఒకరి తర్వాత ఒకరు శివుని దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా మహిళలు అవివాహతలు శివుని పవిత్ర పరమైన శివరాత్రి రోజున జాగరణలో చేసి పునీతులు కావాలని మ్రొక్కు కున్నారు. శివునికి అత్యంత ప్రీతికరమైన మారేడు దళాలతో వివిధ రకాల పూలమాలలు లింగార్చన కుంకుమార్చన తైలాభిషేకం వంటి పూజలు చేసి శివుని ఆరాధించుకున్నారు ఈ సందర్భంగా పలు గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్నారు.

# కొవ్వాడలో పరవశించిన పరమశివుడు






**పూసపాటిరేగ, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన కొవ్వాడలో ఉన్న స్వయంభు రుద్రుడు భక్తుల పూజలతో పరవశించిపోయాడు. భక్త జనం నుంచి నిత్యం పూజలు అందుకుంటున్న ఈ స్వయంభు రుద్రునికి శివరాత్రి పర్వ దినాన కూడా భక్తులు వేకువ జాము భక్తులు పోటెత్తారు. శివాలయ కమిటీ, యువత గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి స్థానిక సర్పంచ్, జనసేన నాయకుడు కోట్ల రఘు మహా అన్నదాన కార్యక్రమానికి రూ. 35000 లు వితరణగా అందజేశారు. శివాలియా పరిసర ప్రాంతాల్లో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు మహా అన్నదాన కార్యక్రమం, ఆలియా పరిసర ప్రాంతాలు విద్యుత్ కాంతులు, సహస్ర దీపార్చన కార్యక్రమం కోటి వెలుగులు నింపినట్లయితే. ముందుగా వినాయకునికి ప్రత్యేక పూజలను నిర్వహించిన భక్తజనం అనంతరం పరమశివుడికి జలాభిషేకాలతో పాటు విభూది అభిషేకాలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. హాలియా పరిసర ప్రాంతమంతా శివనామ స్మరణతో మారు మోగింది. హాలియా పరిసర ప్రాంతాల్లో లోక శాంతి కళ్యాణార్థం ప్రత్యేక హోమం కార్యక్రమం తో పాటు పరమశివుడికి అర్ధరాత్రి సమయంలో లింగోద్భవ కార్యక్రమాన్ని కూడా నిర్వహించేందుకు ఏర్పాటు చేయగా భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# పించన్ల పంపిణీ కార్యక్రమంపై సమావేశంలో రగడ




**పూసపాటిరేగ, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** ప్రతినెల అందిస్తున్న సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రైవేటు వ్యక్తుల ద్వారా పంపిణీ చేయడం పై సభలో గందరగోళానికి దారి తీసింది. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మహంతి కళ్యాణి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ప్రతి నెల అందించే సామాజిక పింఛన్ల కార్యక్రమంలో ప్రైవేట్ వ్యక్తులు, పార్టీ నాయకుల ద్వారా పంపిణీ చేయడం ఎంత మాత్రం సమంజసం కాదంటూ వైస్ ఎంపీపీ అల్లాడ రమేష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు సభ దృష్టికి తీసుకు వెళ్లారు. కాయ పంచాయితీల్లో ప్రజాప్రతినిధులను కాదని పార్టీ నాయకులతో పంపిణీ చేయడం ఏమిటంటే శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఇదే విషయాన్ని పూసపాటి రేగ సర్పంచ్ సీతారాం కూడా పింఛన్ల పంపిణీలో



ప్రైవేటు వ్యక్తుల జోక్యంపై గొంతు కలపడంతో ఎంపీడీవో రాధిక కల్పించుకొని ఇకనుంచి పింఛన్ల పంపిణీ విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇవ్వడంతో సభ్యులు శాంతించారు. తాగునీటి సమస్యపై ఆర్ డబ్ల్యు ఎస్ జె ఈ హేమంత్ తాగునీటి సమస్యపై మాట్లాడుతుండగా కొప్పెర్ల సర్పంచ్ శంక బత్తుల సత్తిబాబు కొప్పెర్ల పంచాయతీ పరిధిలో ఉన్న హరిజన కాలనీ తో పాటు గొల్లపేట, పాత కొప్పెర్లలో తాగునీటి సమస్య ఇబ్బందికరంగా మారిందని, ఈ మూడు ప్రాంతాలకు బోర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇదే విషయాన్ని గత సమావేశాల్లో కూడా చర్చించిన విషయాన్ని సత్తిబాబు గుర్తు చేశారు. దీనితో జేఈ హేమంత్ కల్పించుకొని నిధుల సమస్య వెంటాడుతుందని, నిధులు మంజూరు అయితే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానంటూ హామీ ఇచ్చారు. కందివలస లో కూడా జలజీవన్ మిషన్ కింద పైపులైన్ల కోసమని రహదారులను తవ్వి సార్ గాని వాటిని పోర్చునైనా లేదని ఆ గ్రామ సర్పంచ్ గణేష్ జేఈ దృష్టికి తీసుకువెళ్లగా వారం రోజుల్లో సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాను అంటూ హామీ ఇచ్చారు. గత సమావేశాల్లో తీరప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మలతో పాటు విద్యుత్ స్తంభాల కోసం రెండు కోట్ల అవసరమని అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదించుగా రూ. 50 లక్షలు మంజూరయ్యాయని వాటితో పాత కొప్పెర్లతో పాటు పూసపాటి రేగ, రెల్లివలస, కుమిలి గ్రామాలకు అవసరమైన చోట ట్రాన్స్ఫార్మర్లను ఓవర్ లోడ్ కారణంగా అమర్చడం జరిగిందని, అదేవిధంగా అవసరమైన చోట విద్యుత్ స్తంభాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా జేఈ వివరించడంతో సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధికతో పాటు పలు శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు.

# విశాఖలో నేవీ విన్యాసాలు...

**- నాలుగు రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు తప్పనిసరి - 16 నుంచి 19 వరకు సముద్రతీరంలో నౌకాదళ మహోత్సవాలు - రాష్ట్రపతి సహా పలువురు ప్రముఖుల రాకతో విశాఖలో కట్టుదిట్టమైన భద్రత - 18, 19 తేదీల్లో మధ్యాహ్నం 1 నుంచి రాత్రి 9 వరకు కఠిన రవాణా నియంత్రణలు - అనుమతి పత్రాలు లేని వాహనాలకు సముద్రతీర రహదారిలో ప్రవేశం లేదు - సాధారణ ప్రజలకు ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు - కాలినడకన గ్యాలరీలకు ప్రవేశం - భారీ వాహనాల రాకపోకలపై మూడు రోజులపాటు నిషేధం - ప్రజలు సహకరిస్తేనే అంతర్జాతీయ కార్యక్రమం విజయవంతం - ప్రజలు సహకరించాలని సీపీ విజ్ఞప్తి**

**(క్రైం బ్యూరో :మేజర్ న్యూస్)**




భారత నౌకాదళం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఐఎఫ్ఆర్, మిలాన్, అయోన్స్, అంతర్జాతీయ నగర ప్రదర్శన- -2026 కార్యక్రమాలు ఫిబ్రవరి 16 నుండి 19 వరకు విశాఖపట్నంలో ఘనంగా జరగనున్నాయి. ఈ వేడుకలకు భారత రాష్ట్రపతి, కేంద్ర రక్షణ మంత్రి, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విదేశీ ప్రతినిధులు సహా పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు పలు మార్గాలలో వాహన రాకపోకలకు ఆంక్షలు విధించినట్లు నగర పోలీసులు తెలిపారు. రిహార్సల్ రోజుల్లో మార్పులు ఫిబ్రవరి 16, 17 తేదీల్లో మధ్యాహ్నం ఒక గంట నుండి సాయంత్రం ఆరు గంటల వరకు సముద్రతీర రహదారిలో సముద్రం వైపు సగభాగాన్ని నౌకాదళ ప్రదర్శన సాధన కోసం కేటాయించారు. ఈ సమయంలో ఎన్టీఆర్ సర్కిల్, పార్క్ హోటల్ కూడలి వద్ద వాహనాలకు మళ్లింపులు ఉంటాయి. సముద్రతీర సందర్శకులు సాయంత్రం ఆరు గంటల తరువాత మాత్రమే రావాలని సూచించారు.

**- 18,19 తేదీల్లో కఠిన ఆంక్షలు**

ఈనెల ఫిబ్రవరి 18న సంపూర్ణ సాధన, 19న అంతర్జాతీయ నగర ప్రదర్శన జరుగనున్నందున మధ్యాహ్నం ఒక గంట నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు కలెక్టరేట్ కూడలి నుండి నౌకాదళ తీర బ్యాటరీ వరకు, సీఆర్ రెడ్డి సర్కిల్ నుండి ఆలిండియా రేడియో కూడలి మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు, పందిమెట్ట కూడలి నుండి నోవోటెల్ ప్రాంతం వరకు వాహన రాకపోకలు పూర్తిగా నిలిపివేయబడతాయి. అనుమతి పత్రాలు లేని వాహనాలకు ప్రవేశం ఉండదు.

**- అనుమతి పత్రాలు కలిగిన వారికి ప్రత్యేక పార్కింగ్**

వివిధ రంగుల అనుమతి పత్రాలు కలిగిన వాహనదారులు వారికి కేటాయించిన ప్రాంగణాలలో వాహనాలు నిలిపి, అక్కడి నుండి కాలినడకన గ్యాలరీలకు చేరుకోవాల్సి ఉంటుంది. సిరిపురం, ఆలిండియా రేడియో,ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేశారు.సాధారణ వాహనదారులకు పలు సూచనలు చేశారు. వాహనదారులు తమ వాహనాలను ఎంజీఎం మైదానం, సమతా వసతి గృహ మైదానం, జిల్లా పరిషత్ ప్రాంగణం, వైద్య కళాశాల క్రికెట్ మైదానం వంటి ప్రదేశాలలో నిలిపి, అక్కడి నుండి కాలినడకన సముద్రతీరానికి వెళ్లాలి. సముద్రతీర గ్యాలరీలు నిండిన తర్వాత అదనపు ప్రజలకు ప్రత్యేక నిల్వ ప్రదేశాలలో పెద్ద తెరల ద్వారా ప్రదర్శనలు చూపించనున్నారు.అయితే అత్యవసర వాహనాలకు మార్గదర్శకాలు జారీ చేశారు.అంబులెన్సులు మరియు అత్యవసర వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాలు కేటాయించారు. ప్రముఖుల భద్రతా వాహనాలు కూడా ప్రత్యేక మార్గాల ద్వారా తరలించబడతాయి.

**- భారీ వాహనాలపై ఆంక్షలు**

ఖఈనెల ఫిబ్రవరి 17 నుండి 19 వరకు ఉదయం ఏడు గంటల నుండి రాత్రి పది గంటల వరకు కాన్వెంట్ కూడలి, షీలానగర్, సింధియా మార్గాలలో భారీ వాహనాల రాకపోకలు నిషేధించారు. లారీలు తమ యార్డులలోనే నిలిపివేయాలని పోలీసులు సూచించారు.

నగర ప్రజలు, వాహనదారులు ఈ మార్గదర్శకాలను పాటించి పోలీసులకు సహకరించి ఈ అంతర్జాతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగర పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# హార్బర్ ఏసీపీ పోస్టింగ్ పై రాజకీయ రచ్చ..?

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

పరిపాలనా అవసరాలకు అనుగుణంగా ఉండాల్సిన బదిలీలు ఇప్పుడు రాజకీయ, ఆర్థిక ప్రభావానికి సాధనాలుగా మారాయి, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, రెగ్యులేటరీ , భూసంబంధిత శాఖల కీలక పోస్టింగులపై రాజకీయ ప్రభావం పెరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలపై నియంత్రణలేని రాజకీయ జోక్యం ఇప్పుడు అత్యంత ప్రమాదకరమైన వ్యవస్థాగత అవినీతిగా మారింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం శ్రీకాకుళం నుండి విశాఖపట్నంకు బదిలీ అయిన ఏసీపీ వివేకానంద విధుల్లో చేరి బాధ్యతలు స్వీకరించిన కొద్ది సమయంలోనే, సుమారు ఒక గంటలో పే మళ్లీ శ్రీకాకుళంకు బదిలీ చేస్తూ కొత్త ఆదేశాలు వెలువడటం పరిపాలనా నిర్ణయాల్లో స్థిరత్వం గంభీరత లోపాన్ని బహిర్గతం చేస్తోంది. ఈ ఘటన ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న టిడిపి- జనసేన- బీజేపీ కూటమి ప్రభుత్వ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపనుంది. పదేపదే బదిలీలపై వివాదాలు చెలరేగడం వల్ల పరిపాలనా అవసరాల కంటే రాజకీయ ప్రయోజనాల ఆధారంగా పోస్టింగులు జరుగుతున్నాయనే బలమైన అభిప్రాయం ప్రజల్లో ఏర్పడుతోంది. ఇలాంటి సంఘటనలు పోలీసు, సివిల్ సర్వీసుల్లో పనిచేస్తున్న అధికారుల ఉత్సాహాన్ని దెబ్బతీసి, నిజాయితీ అధికారులను నిరుత్సాహపరుస్తాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసు వ్యవస్థలో తరచుగా జరిగే రాజకీయ జోక్యం చట్ట అమలు సామర్థ్యాన్ని బలహీనపరుస్తుందనే విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి ఆకస్మిక, అవమానకరమైన బదిలీలు నిజాయితీగా పనిచేసే అధికారుల మనోధైర్యాన్ని దెబ్బతీయడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులకు రాజకీయ ఒత్తిడులు వచ్చినప్పుడు నిబద్ధత, చట్టబద్ధ విధానాలకు విలువ లేదనే ప్రమాదకర సంకేతాన్ని ఇస్తాయనే విమర్శలు వస్తున్నాయి. ఇటువంటి నిర్ణయాలు వివిధ ప్రభుత్వ శాఖలలో గందరగోళాన్ని సృష్టించి పరిపాలనా క్రమశిక్షణను, స్థిరత్వాన్ని దెబ్బతీసే అవకాశం లేకపోలేదు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలపై నియంత్రణలేని రాజకీయ జోక్యం ఇప్పుడు అత్యంత ప్రమాదకరమైన వ్యవస్థాగత అవినీతిగా మారింది.ఇది పరిపాలనను, ప్రజల విశ్వాసాన్ని, ప్రజాసేవల అందింపును తీవ్రంగా దెబ్బతీస్తోంది. ఎసిపి స్థాయి అధికారికే ఇటువంటి పరిస్థితి ఏర్పడటం చాలా విచారకర విషయం. ఇక ఏసీబీ స్థాయి అధికారి పరిస్థితి అలా ఉంటే సీఐ ల పరిస్థితి ఇంకా ఎలా ఉంటుందో అనే చర్చ మొదలైంది. సీనియర్ అధికారులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వకపోవడం పట్ల విమర్శలు వచ్చి పడుతున్నాయి. అనుభవం లేని 2009 బ్యాచ్ సీఐలతో ఇంత పెద్ద నగరంలో పెద్ద పోస్టులు ఇవ్వడం కూడా పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. విమర్శలకు తావిచ్చింది. సామాజిక వర్గం కార్డు తో ఇక్కడ అధికారులు బరితెగింపుతో వ్యవహరిస్తున్న వైనంపై కొందరు సీనియర్ అధికారులు మండిపడుతున్నారు. సీనియారిటీకి, సిన్సియారిటికి ప్రాధాన్యత ఇవ్వకుండా కేవలం కులం కార్డు చూసి పోస్టింగ్ లేదా బదిలీలు చేయడం నిరంతర ప్రక్రియగా కూటమి ప్రభుత్వంలో కొనసాగడం విపక్ష పార్టీల నేతలు ధ్వజమెత్తుతున్నారు. పోలీసు శాఖలో కూడా సామాజిక వర్గాల మేర విడిపోయి వేరు వేరు కుంపట్లు పెట్టుకొని తమ ఆధిపత్యం కొనసాగిస్తున్నారు. వీరికి రాజకీయనేతలు తోడు కావడంతో సీనియర్ అధికారులకు కీలక పోస్టింగులు రాకుండా జరుగుతుంది. గతంలో అనుభవము లేని అధికారులను విశాఖలో కీలక పోస్టింగులకు ఇవ్వడంతో క్రైమ్ రేటు అంతకంతకు పెరుగుతూ వస్తూ ఉంది. విశాఖ నగరంపై సరైన అవగాహన లేని వారిని, అవినీతి అధికారులుగా ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తీసుకువచ్చి విశాఖపట్నం పోలీస్ స్టేషన్లలో పోస్టింగులు ఇస్తూ ఉండటం పై కూడా ప్రతిపక్ష పార్టీల నేతలు ధ్వజమెత్తుతున్నారు. కొందరు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో గల పోలీస్ స్టేషన్లలో తమ సామాజిక వర్గానికి చెందిన అధికారులను వేయించుకుంటున్నారు. దీంతో విశాఖ పోలీసు శాఖలో కీలక పోస్టింగులలో ప్రధాన సామాజిక వర్గాలకు చెందిన అధికారులే వస్తున్నారు. రాజకీయ చదరంగంలో పోలీసు అధికారులు పావులుగా మారుతున్నారు.

**- పరిపాలన వ్యవస్థను బలహీనపరుస్తున్న రాజకీయ జోక్యం..**

వివిధ ప్రభుత్వ శాఖలలో విపరీతంగా పెరిగిన రాజకీయ జోక్యం కారణంగా పరిపాలన వ్యవస్థ మరింత బలహీనంగా మారుతుందని ప్రముఖ న్యాయవాది డాక్టర్ కాసపు వివివి సత్యనారాయణ పేర్కొన్నారు. దీనిపై ఆయన ఒక ప్రకటన కూడా విడుదల చేశారు. ఏ సి పి వివేకానంద బదిలీ వ్యవహారం పై స్పందిస్తూ ప్రభుత్వానికి చురకలాంటించారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలపై నియంత్రణలేని రాజకీయ జోక్యం ఇప్పుడు అత్యంత ప్రమాదకరమైన వ్యవస్థాగత అవినీతిగా మారిందన్నారు. పరిపాలనా అవసరాలకు అనుగుణంగా ఉండాల్సిన బదిలీలు ఇప్పుడు రాజకీయ, ఆర్థిక ప్రభావానికి సాధనాలుగా మారాయని వెల్లడించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, పదవీకాల భద్రత, సివిల్ సర్వీసెస్ బోర్డులు, వ్రాతపూర్వక ఆదేశాల విధానం వంటి చట్టపరమైన రక్షణలు ఉన్నప్పటికీ, వాటిని అమలు చేయకపోవడం, ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టడం వల్ల ఈ పరిస్థితి కొనసాగుతోందని ఆయన తెలిపారు. రాజకీయ ఆర్థిక వ్యవస్థలో పారదర్శకత పెంపు అవసరమని ఆయన డిమాండ్ చేశారు. బదిలీ-పోస్టింగ్ అవినీతి వ్యవస్థను నిర్మూలించకపోతే ఆంధ్రప్రదేశ్ లో అవినీతి నిరోధక చర్యలు ఫలితం ఇవ్వవని ఆయన స్పష్టం చేశారు.

## పద్మనాభంలో భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి జరుపుకున్న భక్తులు



**పద్మనాభం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో ప్రతి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా గ్రామస్తులందరూ వేగుజామునుండే స్థానిక శివాలయాల తోపాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న శివాలయాలకు వెళ్లి మహాశివునికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. పద్మనాభం మండలంలో శివాలయాల లన్ని భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ ప్రాంగణం అంతా శివనామస్మరణతో మార్మోగాయి. కొందరు భక్తులు ఉదయం నుంచి ఉపవాసాలు ఉంటూ రాత్రి భక్తిశ్రద్ధలతో శివనామ స్మరణ చేస్తూ అర్ధరాత్రి 12 గంటలకు శివాలయాలలో మహా రుద్రాభిషేకాలు నిర్వహిస్తామని సోమవారం వేకువ జామున వీలును బట్టి సముద్ర స్థానాలు లేదా నదీ స్థానాలు నిర్వహిస్తామని అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తామని తెలియజేశారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని సోమవారం పద్మనాభంలో ఉన్నటువంటి శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ తెలియజేశారు.గత ఏడాది కంటే ఈ ఏడాది మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని శివాలయాలకు అత్యధిక భక్తులు వచ్చినట్లు ఆలయ కమిటీలు, పండితులు తెలియజేశారు.

# మహా శివరాత్రి ప్రత్యేక పూజలు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** మహా శివరాత్రి సందర్భంగా ఎండాడలో ప్రజా పిత బ్రహ్మ కుమారీస్ అధ్వర్యంలో నిర్వహించిన త్రిమూర్తి శివ జయంతి మహోత్సవం లో భాగంగా అభిషేక లింగ దర్శనం, సహస్ర లింగ దివ్య దర్శనం కార్యక్రమంలో వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ పాల్గొని పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శన ను తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బ్రహ్మ కుమారీస్ ప్రతినిది రామేశ్వరీ, సంఘ సేవకురాలు లక్ష్మీ భార్గవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సంస్థల కళాకారులు తమ నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయ కారకుడు శివుడికి ఎంతో ప్రీతికరమైన శివరాత్రి రోజున శివ ధ్యానంలో గడపాలని పేర్కొన్నారు. శివారాధనలో పాల్గొనటం నా అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు. ఈ సందర్భంగా వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అలానే పలువురు కళాకారులను చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ చేతుల మీదుగా సత్కరించారు. అనంతరం కైలాసగిరి పై ఉన్న మెహర్ బాబా దివ్య సమాజం అధ్వర్యంలో జరిగిన పూజాది కార్యక్రమంలో పాల్గొన్నారు. మహా శివునికి ఎంతో భక్తి తో పూజలు చేశారు. అనంతరం కైలాసగిరి పై ఉన్న కైలాసనాదుని ఆలయంతో జరిగిన శివరాత్రి మహోత్సవంలో పాల్గొని, కైలసనాధునికి అభిషేకం జరిపారు. అనంతరం ఎం వి పి కాలనీ సెక్టార్ 1 లో గల బ్రహ్మ కుమారీస్ అధ్వర్యంలో నిర్వహించిన శివరాత్రి మహోత్సవంలో పాల్గొని శివుడికి పూజలు జరిపారు. రామాటాకిస్ దరి వినాయక నగర్ కాశీ విశ్వేశ్వర స్వామి సేవా సంఘం అధ్వర్థంలో శివాలయంలో పూజాది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివుడు ఆరాధనలో పాల్గొని అభిషేకం జరిపారు. ఆలయ ప్రతినిధులు చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ని ఘనంగా సత్కరించారు.

# వై.పి.ఎల్ "డే అండ్ నైట్ " ప్రారంభించిన ఎమ్మెల్యే



**నరసన్నపేట ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్:** నరసన్నపేట జూనియర్ కళాశాల మైదానంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వై పీఎల్ 9 డే అండ్ నైట్ క్రికెట్ పోటీలను శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆదివారం ప్రారంభించారు.మహాశివరాత్రి సందర్భంగా ఏటా ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. మాజీ కేంద్ర మంత్రి కింజరాపు యర్రన్నాయుడు జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం శివరాత్రి రోజున నిర్వహించే పోటీలలో క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. వై ఎం సి ఏ ఆధ్వర్యంలో ఈ క్రికెట్ పోటీల ప్రీమియర్ లీగ్ పోటీలను ఈ నెల 8వ తేదీ నుండి నిర్వహించారు. ఫైనల్ పోటీలకు 16 టీములను ఎంపిక చేయడం జరిగింది. ఆదివారం నిర్వహిస్తున్న డే అండ్ నైట్ మ్యాచ్లో ఈ టీం లో పాల్గొంటున్నాయి. ఎర్రన్న ప్రీమియర్ లీగ్ ( ఐపీఎల్) సీజన్--9 పోటీలను ప్రభుత్వ కాలేజీ ప్రాంగణంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన అధికారికంగా ప్రారంభించారు ముందుగా దివంగత మాజీ కేంద్ర మంత్రి యర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే కూటమి నాయకులు ఘన నివాళులు అర్పించారు.అనంతరం డే అండ్ నైట్ మ్యాచ్కు ఎంపికైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి, క్రీడల ద్వారా యువత ఆరోగ్యవంతంగా, క్రమశిక్షణతో ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని ఉత్సాహపరుస్తూ స్వయంగా బ్యాట్ పట్టి క్రికెట్ మ్యాచ్ను ప్రారంభించారు. వై.యం. సి.ఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు, కార్పొరేషన్ చైర్మన్లు,కూటమి నాయకులు, కార్యకర్తలు ,యువత, క్రీడా అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలకు తమ మద్దతు తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఎర్రన్న ప్రీమియర్ లీగ్ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా, యర్రన్నాయుడు సేవలను స్మరించుకునే వేదికగా నిలుస్తోంది.స్థానికంగా నిర్వహించే ఈ పోటీలు గ్రామీణ యువత ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఇలాంటి కార్యక్రమాలకు తాము ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు.కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమై క్రీడాకారులు, ప్రేక్షకుల హర్షధ్వానాలతో విజయవంతంగా కొనసాగింది.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఇతర ప్రజాప్రతినిధులు,

# రమణబాబుకు "సాహితీ శిరోమణి ప్రతిభా" పురస్కారం

**నరసన్నపేట జనవరి 15 మేజర్ న్యూస్:**ప్రపంచ సాహిత్య చరిత్రలో ఐ.ఎస్.ఓ. గుర్తింపు పొంది 36 ప్రపంచ రికార్డులు స్వంతం చేసుకుని కవితా ప్రస్థానంలో ప్రభంజనం సృష్టిస్తున్న అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవాసంస్థ శ్రీశ్రీ కళావేదిక సాహిత్య రథసారథి, కళారత్న కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీకాకుళంలో జరిగిన "సిక్కోలు సాహితీ సంబరం" లో భాగంగా 163వ జాతీయ శతాధిక కవిసమ్మేళనంలో నరసన్నపేటకు చెందిన ఉదండ్రావు రమణబాబు తన కవితా గానం వినిపించి శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ నుండి "సాహితీ శిరోమణి ప్రతిభా పురస్కారం" అందుకున్నారు. శ్రీశ్రీ కళా వేదిక జాతీయ



అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి పార్థసారథి శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ ఉమామహేశ్వరరావు, ఉత్తరాంధ్ర అధ్యక్షులు గోవిందరావు పలువురు సాహితీవేత్తలు రమణబాబుకు అభినందనలు తెలియజేశారు..

# విద్యుత్ సామాగ్రి దగ్ధం 20 లక్షలు నష్టం



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 15,మేజర్ న్యూస్:**మండలంలో కొల్లిపాడు గ్రామంలో ధూపాన భాస్కర్రావు చెందిన విద్యుత్ సామాగ్రి శనివారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదానికి దగ్ధం అయ్యాయి. యాంప్లి వైర్లు, సౌండ్ బాక్సులు, లైట్ డెకరేషన్ సిస్టం, ఇతర విద్యుత్ సామాగ్రి అగ్నికి ఆహుతి అయి సుమారు 20 లక్షల రూపాయలు నష్టం జరిగింది. అగ్నిమాపక వాహనం వచ్చినప్పటికీ ఈ లోపు జరగవలసిన నష్టం జరిగిపోయింది. ప్రమాదం ఎలా జరిగిందో తెలియడం లేదని బాధితులు అంటున్నారు. దీనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నారు.

# శ్రీ పంచధామ క్షేత్రాన్ని దర్శించుకొన్న కేంద్ర మంత్రి



**కోటబొమ్మాళి ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలం చిన్న హరిశ్చంద్రపురం శ్రీపంచధామ క్షేత్రాన్ని కేంద్ర పౌర విమానాయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు దర్శించుకున్నారు. ఆయన ఆదివారం శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్తో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. వారితోపాటు రాష్ట్ర కళింగ కోమటి కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, టీడీపీ నేతలు వెలమల కామేశ్వరరావు, తర్ర రామక్రిష్ణలు ఉన్నారు. అలాగే మండలంలో ప్రముఖ శైవ క్షేత్రాలలో భక్తులు హరనామస్మరణతో మార్మోగాయి. స్థానిక మల్లేశ్వరస్వామి ఆలయంలో వేకువజామునుంచి భక్తులు క్యూ కట్టారు. స్థానిక ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సదుపాయం కల్పించారు. అలాగే ఆలయం చుట్టు పరిశుద్యపు పనులు నిర్వహించారు. భక్తులకు ఉచితంగా ప్రసాధం పంపిణీ చేశారు. కొత్తపేట శివకేశవ పంచాయతన ఆలయంలోను, నిమ్మాడ, దంత, కురుడు, సుబ్బరావుపేట, లఖందిడ్డి, గంగరాం, ఊడికలపాడు, యలమంచిలి, జర్జంగి, చవితిపేట ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిట్టేవలస శివాలయంలో భక్తులు పెద్ద ఎత్తున అరటి గెలలు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ప్రతి సోమవారం మండల స్థాయిలో పిజిఆర్ఎస్ విధిగా



**హుకుంపేట. ఫిబ్రవరి 15.(సూర్య మేజర్ న్యూస్ ):**అల్లూరి జిల్లాలో కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండల స్థాయిలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని కలెక్టర్ నిర్ణయించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, తహసీల్దార్, ఎంపిడివో, వైద్య, వ్యవసాయ శాఖల అధికారులు ఉదయం 10 గంటలకు హాజరై అర్జీలను స్వీకరించి, ఆన్లైన్లో నమోదు చేసి గడువు లోపు పరిష్కారించాలని కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కారించాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఏపీ స్కూల్ విద్యార్థులకు పూర్తిగా ఉచితం.. ఈ నెల 17న రెడీగా ఉండండి



**హుకుంపేట. ఫిబ్రవరి 15(సూర్య.. మేజర్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ లో స్కూల్ విద్యార్థులు, యువతకు కడుపులో నులి పురుగులకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా చిన్న పిల్లలు కడుపులో నులి పురుగుల కారణంగా ఇబ్బందిపడుతుంటారు. కొందరు పిల్లలు రక్తహీనతకు గురయో ప్రమాదం ఉంది. ఈ క్రమంలో ఈ నెల 17న చిన్నారులు, యువత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ వైద్యాఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 'నులిపురుగులను నులి?మేద్దాం'అనే నినాదానంతో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణి చేయనున్నారు. ఈ టాబ్లెట్స్ పూర్తిగా ఉచితంగా అందజేస్తారు.పిల్లలు, యువత బహిరంగంగా మాలవిసర్జనకు వెళ్ళినప్పుడు కొన్ని నట్టల గుడ్లు మట్టిలో చేరి ఉంటాయి. అవి ఆయా మార్గలలలో జీర్ణసాయంలోకి చేరతాయి. ఇవి కడుపులో చేరితే అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాలిసి వస్తుంది.అంతేకాదు చెప్పులు లేకుండా మట్టిలో నడిచినా సరే శరీరం ద్వారా ఇవి మెల్లిగా జీర్ణకోసంలోకి వెళ్తాయి. నులిపురుగులు కడుపులో చేరగానే అనారోగ్య సమస్యలు మొదలవుతాయి. ముఖ్యంగా ఆకలి ఉండదు. కడుపు నొప్పి వస్తుంది. బరువు తగ్గుతారు. కడుపు ఉబ్బరంగా ఉంటుంది. ఒంటిపై దద్దుర్లు వస్తాయి. రక్తహీనత, ఆయాసం, కాళ్ళ వాపులు, మొహం ఉబ్బిపోవడం, న్యూమోనియా, ఆయాసం కూడా వస్తుంది.అందుకే ఈ నులిపురుగులకు చెక్ పెట్టేందుకే ఏడాదిలో రెండుసార్లు ఆల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల టాబ్లెట్ వేసుకుంటే సరిపోతుంది. ఈ టాబ్లెట్ ఆ నులి పురుగుల్ని నిర్మూలిస్తుంది. ఈ మేరకు ఆల్బెండజోల్ టాబ్లెట్ను ఆయా వయసును బట్టి అందిచాల్సి ఉంటుంది.'2నుంచి 5ఏళ్ళ వయసున్న పిల్లలు అర టాబ్లెట్ వేయాలి. అదే 6నుంచి 19 ఏళ్ల లోపు వారికి మొత్తం టాబ్లెట్ వేయాలి అని డాక్టర్లు సూచిస్తున్నారు. ఈ మేరకు ఆయా జిల్లాల వారీగా టాబ్లెట్స్ ను వైద్య ఆరోగ్య శాఖ పంపిణి చేస్తుంది. అన్ని జిల్లాల్లోని ఆరోగ్య కేంద్రాల పరిధిలో అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్స్, కాలేజీలకు టాబ్లెట్స్ పంపిణి చేశారు. ఈ టాబ్లెట్ల పంపిణి, పిల్లలకు వేసేలా ప్రతి స్కూల్కు ఒక ఆరోగ్య శాఖ సిబ్బందిని పర్యవేక్షణకు నియమించారు. అధికారులు, అలాగే గ్రామాల్లో ఆశా, అంగన్వాడీకార్యకర్తలతో పాటుగా స్వచ్ఛంద సేవా సంఘాల ప్రతినిధులు కూడా సాయం అందిస్తారు. తల్లిదండ్రులు ఈ నెల 17న పిల్లలకు నులిపురుగుల మాత్రలు వేయించడం మర్చిపోవద్దు. ఈ మేరకు అన్ని జిల్లాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే ఉంది ప్రభుత్వం.




## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**పార్వతీపురం, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** మహా శివరాత్రి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు బంధలుప్పి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చీకటి శంకరరావు అన్నారు. ఆదివారం ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అడ్డపుశీల గ్రామంలో వేంచేసి యున్న శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య శాఖ అధికారులు ఆదేశాలు మేరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాలయంనకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఏర్పడకుండా ఉండేందుకు ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. దగ్గు, జలుబు, జ్వరం, మైనర్ ఆరోగ్య సమస్యలు చూస్తామన్నారు. రోగులకు వైద్య సేవలు అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేశామామన్నారు. ఈ వైద్య శిబిరంలో 150మంది రోగులకు వైద్య సేవలు అందించమన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

**– వేకువ జామునుండే శివాలయాల్లో బారులు తీరిన భక్తులు – ప్రత్యేక పూజలు, అర్చనలు అభిషేకములు, నిర్వహించిన భక్తులు**

**– భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేసిన కమిటీ సభ్యులు – మహా శివరాత్రి సందర్భముగా కిటకిటలాడిన శివాలయాలు**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో శివనామ స్మరణతో మార్మోగాయి.వేకువ జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, అభిషేకములతో పాటు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని గిజబ గ్రామంలోని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం, శివ్వాశీ గ్రామంలోని పవిత్ర నాగావళి నది తీరమున ఉన్న శ్రీఉమారామ లింగేశ్వర స్వామి ఆలయం, నాగూరు గ్రామంలోని శ్రీచంద్రశేఖర స్వామి ఆలయం, అదే విధశీగా గరుగుబిల్లి, రావుపల్లి, రావివలస, తోటపల్లి, పెద్దూరు, గొట్టివలస, తదితర గ్రామాల్లోని శివాలయాల్లో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదంను అందజేశారు. గిజబ గ్రామంలోని శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు మరడాన సింహాచలం నాయుడు,మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల శంకరరావు, మాజీ సర్పంచ్ మరడాన కృష్ణశీనాయుడు, కమిటీ సభ్యులు మరడాన గౌరీశంకర్రావు, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా భక్తులకు ప్రసాదము పంపిణీ చేశారు. రావివలస గ్రామంలో ని శివాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి మార్కండేయశర్మ (కిరణ్ గురుస్వామి) ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. శివరాత్రి సందర్భంగా భక్తులకు పంపిణీ చేసేందుకు బూంది ప్రసాదమును గ్రామానికి చెందిన గంట వెంకటరమణ అందజేశారు.

## పెదబొండపల్లి శివాలయం ఘనంగా మహా శివరాత్రి పూజలు





**పార్వతీపురం, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** మహా శివరాత్రి సందర్భంగా పార్వతీపురం మండలం, పెదబొండపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నందుఘనంగా భక్తులు పూజలు నిర్వహించారు.ఆలయంలోశివనామస్మరణతో మారుమార్మరోగాయి. భక్తులకు ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండాభక్తులు సౌకర్యర్థం కమిటీ సభ్యులు పెద్ద ఎత్తు ఏర్పాట్లు చేసారు.దర్శనం కు వచ్చే భక్తులందరికి పెద్ద ఎత్తున వేల సంఖ్యలో సుమారు 10 వేల మందికి మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. కావున భక్తులందరూ స్వామివారిని దర్శనము చేసుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి వారి యొక్క కరుణా కటాక్షములు పొందాలని మహాశివరాత్రి సందర్భంగా ఎంతో వైభవంగా శివరాత్రి మహోత్సవములు జరిగాయి.ఆదివారం కాపారపు వెంకటరమణ, పెద రామలింగస్వామి, ఆధ్వర్యంలో అర్చన, బాస్మభిషేకం, పంచామృత నారికెలా అభిషేకం, భక్తులకు ప్రత్యేక పసుపు కుంకుమల అభి షేకం జరిపించారు.భక్తులందరికీ ఎంతో వైభవముగా పూజా కార్యక్రమంలో జరిపించారు.అలాగే దర్శనము కొబ్బరికాయలకు గాని, కార్యక్రమం కి గాని ఎటువంటి రుసుము లేదు. కొండపై కొన్ని వందల సంవత్సరాల క్రితం ఎంతో ఆహ్లాదకరమైన స్థలములో కొలువైవున్న శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి, భక్తులందరూ తమ యొక్క జన్మ ధన్యము చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము. సేవకులు కొప్పుల వెలమజిల్లా అధ్యక్షులు, యంపిటిసి మండల పకీరు నాయుడు, రామదండి శ్రీనివాసరావు, భక్తులు ఆలయకమిటీ సభ్యులు గ్రామం ప్రజలు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లోని శివాలయాల్లో అన్నప్రసాద వితరణ



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో అన్నప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించారు.ఈమేరకు మహా శివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని బురదవెంకటాపురం శ్రీజగదీశ్వరస్వామి ఆలయం,గిజబ గ్రామంలోని శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో, శివ్వాం గ్రామంలోని శ్రీఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో, గరుగుబిల్లి గ్రామం లోని శ్రీఅమరేశ్వరస్వామి ఆలయం తోపాటు ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో అన్నప్రసాద వితరణ కార్యక్ర మమును చేపట్టారు.మహాశివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో అన్నప్రసాద వితరణ కార్యక్రమమును నిర్వహించారు.

## శైవ క్షేత్రాల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు

**గుంపలో వైద్య శిబిరాన్ని పరిశీలించిన ఎన్‌సిడి పిఓ డాక్టర్ జగన్ మోహన్**



**పార్వతీపురం, కొమరాడ, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** మహా శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాల్లో భక్తులు, నిర్వాహకులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా డిఎంహెచ్ఓ ఆదేశాలతో వైద్య శిబిరాలు,అత్యవసర సేవలు ఏర్పాటు చేశారు. ఈమేరకు గుంపలో వైద్య శిబిరాన్ని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి.జగన్ మోహన్ రావు ఆదివారం పరిశీలిం చారు. శిబిరాన్ని వినియోగించు కుంటున్న భక్తులు, ఇతర సిబ్బందికి నిర్వహించిన ఆరోగ్య తనిఖీ వివరాలపై వైద్య సిబ్బందితో మాట్లాడి పరిశీలించారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు నమోదు అవుతున్నాయా అని తెలుసుకున్నారు. అక్కడ మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్ల లభ్యత,వైద్య పరికరాలను తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది శిబిరంలో షిఫ్ట్‌ల వారిగా అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం డాక్టర్ జగన్ మోహన్ స్థానికంగా కమిటీ ఏర్పాటు చేసిన మైక్ మాధ్యమం ద్వారా క్షేత్రానికి వచ్చిన భక్తులకు,నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. ఎవరికి ఏ చిన్న సమస్య తలెత్తినా అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అత్యవసర సేవలు కోసం 108 వాహనం ప్రాంగణంలో అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.రమేష్, సర్పంచ్ సుంకరి. సుగుణ, ఆలయ నిర్వాహకులు సి.హెచ్.వీరభద్రస్వామి, హెల్త్ ఈఓ నర్సింగరావు, సూపర్వైజర్ జయగౌడ్, కొమరాడ ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పునర్నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్

**– ఏఎంసి వైస్ చైర్మన్ మండల ప్రధాన కార్యదర్శి రౌతు వేణుగోపాల్ నాయుడు**



**సీతానగరం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టి, ఏపీ పునర్నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,32,205 కోట్ల తో ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమానికి దారితీసే దిశగా ఉందని పార్వతిపురం ఏఎంసి వైస్ చైర్మన్. మండల ప్రధాన కార్యదర్శి రౌతు వేణుగోపాల్ నాయుడు పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌కు నిదర్శనమని తెలిపారు. క్యాపిటల్ సిటీలో అభివృద్ధి పనుల కోసం రూ.6 వేల కోట్లు కేటాయించడాన్ని ఆయన స్వాగతించారు. అంతర్జాతీయ సంస్థలకు హబ్‌గా ఉన్న విశాఖ స్పెషల్ ఎకనామిక్ జోన్‌కు రూ.28 వేల కోట్లు కేటాయించడం ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు. విద్యా శాఖకు మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రూ.32,308 కోట్లు కేటాయించడం రాష్ట్రంలోని విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆనందదాయకమని . రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లే విధంగా బడ్జెట్ రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సముచిత స్థానం కల్పించారని . రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు, వ్యవసాయ రంగానికి రాయితీలు, సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున కేటాయింపులు చేయడం అభినందనీయమన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేలా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని రూపొందించిన ఈ బడ్జెట్ ఏపీ భవిష్యత్తుకు కీలకమవుతుందని అభిప్రాయపడ్డారు.

## అప్పులబాధలు తాళలేక వ్యక్తి ఆత్మహత్య



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** ప్పులబాధ తాళలేక స్క్రాప్ షాపు యజమాని రాగల ఆదినారాయణ (45) శనివారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. భీమవరానికి చెందిన ఆదినారాయణ అచ్యుతాపురం మండలం వెదురువాడ అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ఉంటూ అక్కడే స్క్రాప్ షాపు నడుపుతున్నాడు. అప్పు తీసుకుని ఇనుప సామగ్రి కొనుగోలుకు వ్యాపారపరంగా గాజువాకకు చెందిన ఓ వ్యక్తికి రూ.4లక్షలు ఇచ్చాడు. అయితే ఆ వ్యక్తి ఆ సొమ్మును తిరిగి ఇవ్వకపోవడం వల్ల, అప్పు ఇచ్చిన వారి నుంచి ఒత్తిడి రావడంతో మనస్తాపంతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు తెలి పారు. గతంలో కూడా ఆదినా రాయణ ఆత్మహత్యకు యతి చెప్పారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు సీఐ చంద్రశేఖర్ రావు తెలిపారు.

## అదుపు తప్పిన ద్విచక్ర వాహనదారుడు



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** తరచూ యాక్సిడెంట్లు అవుతూనే ఉన్నాయి సంబంధిత అధికారులు నియమాలు పాటించి యాక్సిడెంట్లను అదుపు చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నాను అంబులెన్స్లో క్షతగాత్రున్ని తరలిస్తున్న దృశ్యం మడుతూరు రోడ్డులో శనివారం ఉదయం బార్క్ పరిశ్రమకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ కార్మికుడు.. భారీ టిప్పర్ లారీ ఎదురుగా రావడంతో అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు. రోడ్డు ఎడ్జ్ బాగా లేకపోవడంతో కింద పడిపోయి గాయప డ్డాడు. స్థానికులు ఆయనన్ను 108 వాహనంలో ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. రహదారికి ఇరువైపులా ఎడ్జ్ బాగాలేని కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి రహదారికి ఇరువైపులా ఎడ్జ్ లేకుండా సమాంతరంగా మట్టి ఫిల్లింగ్ చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## 13వ రోజుకు దళిత రైతుల నిరసన

### – మహిళలు పిల్లలు కూడా దీక్షలో పాల్గొన్నారు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** రాంబిల్లి మండలం, పంచదార్ల గ్రామంలో దళిత రైతులు 13వ రోజు శనివారం తమ ఆందోళనలను కొనసాగించారు. ఈ సందర్భంగా నిరసన శిబిరాన్ని పలువురు దళిత నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దళిత రైతులకు ఈ భూమే జీవనాధారం తప్ప, మరి ఏ ఇతర ఆధారం లేదని తెలిపారు. వారి జీవనాధారం లక్కోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం, అధికారులు, ఇప్పటికైనా దీనిపై స్పందించి బాధిత రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం దిగిరకపోతే రాష్ట్ర స్థాయిలో దళిత పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం దీక్ష స్థలంలో సామూహిక వంట-వార్పు కార్యక్రమం చేసి అందరు కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డి.పట్టా కలిగిన దళిత రైతులందరూ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంక్షోభంలో కూడా వృద్ధిరేటు నమోదయ్యే విధంగా రూపొందించిన బడ్జెట్ ఇది

### – రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** రాష్ట్ర బడ్జెట్ గురించి రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శాసనసభలో శనివారం 2026 - 27 బడ్జెట్ ని ప్రవేశ పెట్టడం జరిగింది. నేడు కూటమి ప్రభుత్వం ఉద్దేశ్యం బడ్జెట్ అంటే కేవలం ఆదాయ వ్యయాల వివరాలను వెల్లడించడం కాదు రాష్ట్ర ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా రాష్ట్రానికి, ప్రజలకి ఒక రోడ్డు మ్యాప్ లా ఉండే విధంగా బడ్జెట్ ని రూపొందించాలని శనివారం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో, పవన్ కళ్యాణ్ నారా లోకేశ్ ఆలోచనల మేరకు రూపకల్పన చేయడం జరిగింది. 2014- 19 కాలంలో విభజిత ఆంధ్రప్రదేశ్లో వృద్ధిరేటు 13.5% ఉంటే 2019 - 24 కాలంలో మూడు పర్సెంట్ పడిపోయింది మరలా ఈనాడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ మూడవ బడ్జెట్ ని పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టడం జరిగింది. 13.75 వృద్ధిరేటు నమోదు అయ్యేవిధంగా తీసుకోవడం రెండు అంకెలు వృద్ధి రేటు సాధించే విధంగా ముందుకెళ్లడం జరుగుతుంది. కాగితాలకే పరిమితమయ్యే బడ్జెట్ లా కాకుండా క్షేత్ర స్థాయిలో వాస్తవాలను , సంక్షేమాన్ని, అభివృద్ధిని పరిగణలోకి తీసుకొని ఈ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు సరిపడా నిధులతో ఈ బడ్జెట్ రూపొందించడం జరిగింది. వ్యవసాయానికి, వైద్య ఆరోగ్య రంగానికి పెద్దపీట వేయడం జరిగింది. అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పడబోతున్న విశాఖకు బడ్జెట్లో 28 వేల కోట్ల రూపాయలు కేటాయించి ప్రణాళికలు రూపొందించడం జరిగింది. రాయలసీమను హార్టీకల్చరల్ హబ్ గా తయారు చేయడం కోసం ఎనిమిది లక్షల హెక్టార్ల నుండి 14 లక్షల హెక్టార్లలో హార్టీ కల్చరల్ పెంచడం కోసం బడ్జెట్లో కేటాయింపులు చేయడం జరిగింది. పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా ప్రాజెక్టులను పూర్తి చేయడం కోసం నిధులు కేటాయించడం, అమరావతికి నిధులు కేటాయించడం జరిగింది. రోడ్లు పోర్టులు అభివృద్ధి చేయడం అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం జరిగింది. ముఖ్యంగా ఆరోగ్య రంగానికి విద్యుత్ రంగానికి కూడా నిధులు కేటాయించడం జరిగింది. విద్యుత్ రంగానికి 13,934 కోట్ల రూపాయలు కేటాయించారు. ఆనాడు జగన్మోహన్ ధరల స్థిరీకరణ కోసం ఐదు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తానని చెప్పి మాట తప్పారు. నేడు కూటమి ప్రభుత్వం ధరల స్దిరీకరణ కోసం కేటాయించింది. వ్యవసాయం కోసం సి ఏం ఆర్ కి నిధులు కేటాయించడం ద్వారా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో సీఎంఆర్ కి ధాన్యం అమ్మిన రైతులు పడిన ఇబ్బందులను ఈ ప్రభుత్వంలో తొలగించడం జరిగింది. రైతన్నా నీకోసం కార్యక్రమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగింది. ఇది చాలా మంచి బడ్జెట్. తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూడా వృద్ధిరేటు నమోదయ్య విధంగా బడ్జెట్ ని రూపకల్పన చేసిన ఆర్థిక మంత్రికి కృతజ్ఞతలు. ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి, పవన్ కళ్యాణ్ ,నారా లోకేష్ అందిస్తున్న సహకారానికి, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ చేసిన సాయానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

## నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ కు వ్యతిరేకంగా పోరాడుతాం, సిపిఎం




**అచ్చుతాపురం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** బల్క్ డ్రగ్ పార్క్ కు వ్యతిరేకంగా పోరాడుతున్న అనకాపల్లి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేడిబోయిన అప్పలరాజు పై పోలీసులు, ప్రభుత్వం అక్రమంగా పిడి యాక్ట్ పెట్టి 45 రోజులు పాటు జైల్లో ఉండి నిర్దోషిగా బయటకు వచ్చిన అప్పలరాజును అచ్యుతాపురం సిపిఎం మండల కమిటీ బృందం ఇంటి వద్ద పరామర్శించడం జరిగింది. మత్స్యకారులు ఈ ప్రాంత ప్రజలకు సిపిఎం అండగా ఉండి నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని అరెస్టులు, జైలు కు సిపిఎం భయపడదని బల్క్ డ్రగ్ పార్క్ ని తక్షణమే నిలుపుదల చేయాలని లేదంటే ప్రజలే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అప్పలరాజు ప్రజల తరుపున చేసిన పోరాటాలను అభినందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, కె రామ సదాశివరావు ,ఎస్ కన్నుమూనాయుడు ,సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్. రాము, కమిటీ సభ్యులు కే సోము నాయుడు, బి రామ్ కుమార్, కాకి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ ప్రజలకు మేలు చేసిన కూటమి ప్రభుత్వం



**మునగపాక, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** రాష్ట్ర నూతన ఆర్థిక బడ్జెట్ ప్రజలకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు అన్నారు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్నా, అవన్నీ అధిగమించి మూడు లక్షల 32 వేల కోట్లు భారీ బడ్జెట్ తో అమలు చేసిందని అన్నారు, అన్నదాత సుఖీభవ, సాగునీటికి, పెద్ద పేట వేయడం జరిగిందని, పల్లె సీమలకు పట్టం కట్టి,ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా మంచినీటి సరఫరా కోసం, అలాగే పంచాయతీరాజ్, ఏప్రిల్ నెల నుండి రైతులకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఉచిత గ్యాస్ సరఫరా, ఈ బడ్జెట్లో మహిళలకు కూడా అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయడం అభినందనీయమని, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు మంజు అన్నారు, అలాగే మునగపాక గ్రామ శాఖ టిడిపి అధ్యక్షుడు దాడి శివ మాట్లాడుతూ రైతులకు లాభసాటిగా రాష్ట్ర వార్షిక ఆర్థిక బడ్జెట్ కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని దాడి శివ అన్నారు.

## నూకాలమ్మ వారి దేవాలయంను ప్రారంభం కు సిద్ధం చేయండి

### : ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో నూతన దేవాలయ నిర్మాణ పనులను ఆదివారం మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా వచ్చే కొత్త అమావాస్య సందర్భంగా మార్చి నెలలో ఆలయాన్ని ప్రారంభించడానికి మిగిలిన పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కొణతాల అధికారులు ,సిబ్బందిని ఆదేశించారు.ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే కొణతాల కు ఆలయ కార్యవర్గం మరియు సిబ్బంది పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే త్వరలోనే పునః ప్రారంభం కానున్న అమ్మవారి దేవాలయం పనులను, మరియు అమ్మవారి నూతన దేవాలయ ప్రారంభోత్సవం నకు మిగిలి ఉన్న పనులను మరియు త్వరలో నిర్వహించే అమ్మవారి జాతర మహోత్సవ ఏర్పాట్లును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను మరియు ధర్మకర్తలు, కార్యనిర్వాహణ అధికారి వై శ్రీధర్, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## మహా శివరాత్రి సందర్భంగా శివాలయాలకు పోటెత్తిన శివ భక్తులు





**లక్కవరపు కోట ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్) :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం ఎల్.కోట మండలంలో గల వివిధ శివా లయాలకు శివ భక్తులు తెల్లవారు జాము నుంచే పోటెత్తి బారులు తీరారు. మహా శు వునికి అభిశేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించుకుని తమని నిత్యం కాపాడాలి అని మనసారా వేడుకున్నారు ఎల్ కోట మండల కేంద్రం లో గల వీరభద్ర స్వామి ఆలయంలో వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో సామూహిక రుద్రాభిషేకాలు అన్నాభిషేఖం మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలాగే సాయంత్రం ప్రాదోష కాల అభిషేకం అర్చన దీపారాధన కార్యక్రమం తో పాటు హరే రామ సంకీర్తన లతో బీసీ కలనో గవర వీధి నెయ్యిల వీది మహిళల కోలాటం తో గ్రామ ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలాగే రాత్రి 10 గంటలకు నక్షత్ర లింగాలకు 108 కళాశాల తో అభిషేకం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మహా శివ రాత్రి విశేషాలు మహా శివుని లీలలను భక్తులకు శ్రీహరి శర్మ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేళ శివాలయాల్లో భక్తి సందడి

### – భక్తులకు అన్నదానం, సేవా కార్యక్రమాలు



**బాడంగి, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా బాడంగి మండలంలోని బాడంగి, పాల్తేరు, భీమవరం, ముగడ, గజరాయుని వలస, కామన్నవలస, పిన్నవలస తదితర గ్రామాల్లో ఆదివారం తెల్లవారు జాము నుంచే శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో అర్చకులు రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. బాడంగిలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఆలయం వద్ద స్వామివారి కళ్యాణోత్సవం, ప్రత్యేక పూజలు మరియు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. అదేవిధంగా కామన్నవలస గ్రామంలోని శ్రీ సోమలింగేశ్వర స్వామి ఆలయంను బాడంగి మండలం వైస్ ఎంపీపీ పాలవలస గౌరు కుటుంబ సమేతంగా సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పులిహార, మజ్జిగ, తాగునీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వారం రోజుల ముందుగానే ఆలయానికి పెయింటింగ్ చేయించడంతో పాటు, భక్తుల రాకపోకలకు సౌకర్యంగా ఆలయానికి వెళ్లే రహదారిని సొంత నిధులతో మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పాలవలస గౌరు మాట్లాడుతూ, ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండేటట్లు మరియు తమకు భగవంతుని సేవ చేసే అదృష్టాన్ని ఎల్లప్పుడూ కలిగించాలని, పరమేశ్వరుడిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు.

## శివాలయాల్లో భక్తి సందడి

### – భక్తులకు అన్నదానం, సేవా కార్యక్రమాలు



**రామభద్రపురం, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా రామభద్రపురం కొట్టక్కి నరసాపురం అరికతోట కొత్తరేగ తదితర గ్రామాల్లో ఆదివారం తెల్లవారుజాము నుంచే శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో అర్చకులు రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఆలయం వద్ద స్వామివారి కళ్యాణోత్సవం, ప్రత్యేక పూజలు మరియు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. అదేవిధంగా గ్రామంలోని. అనంతరం భక్తులకు పులిహార, మజ్జిగ, తాగునీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండేటట్లు మరియు తమకు భగవంతుని సేవ చేసే అదృష్టాన్ని ఎల్లప్పుడూ కలిగించాలని, పరమేశ్వరుడిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ. పురోహితులు ప్రభాకర్ చర్మ. కోరారు.

## చీకటి రామారావు స్మారక పురస్కార గ్రహీత అమరాపు

### – ఎస్వీఆర్ నాటక కళాపరిషత్ ప్రకటన – అమరపు కృష్ణమూర్తికి అవార్డుతో పాటు సన్మానం





**తెర్లాం ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్) :** ప్రముఖ రంగస్థలం నటులు కీర్తిశేషులు చీకటి రామారావు స్మారక పురస్కారాన్ని ప్రముఖ రంగస్థలం నటులు అమరపు కృష్ణమూర్తికి ప్రధానం చేయనున్నారు. ఈ నెల 24వ తేదీన సోమవారం రాత్రి 7 గంటలకు జరుగు సభా వేదిక రాజాశీ శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100 వ జాతర మహోత్సవ సందర్భంగా ఈ అవార్డును సన్మాన గ్రహీత అమరపు కృష్ణమూర్తికి అందించనున్నారు. అమరపు కృష్ణమూర్తి సుమారు రెండు వేలకు పైగా పౌరాణిక నాటక ప్రదర్శన ఇస్తూ వస్తున్న వర్ధమాన గాయకునుగా పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తూ తరుణంలో రాజాం దరి కొండం పేట గ్రామాలకు చెందిన సలాది వెంకటరమణ నాటక కళాపరిషత్ వారు ఏర్పాటుచేసిన సభా వేదికలో నంది అవార్డు గ్రహీత చీకటి రామారావు అవార్డును అమరపు కృష్ణమూర్తికి ప్రముఖులు పెద్దలు కళాభిమానులు కళా పోషకులు సమక్షంలో అందించనున్నట్టు ఎస్వీఆర్ నాటక కళాపరిషత్ అధ్యక్షులు సలాది తులసిదాస్ ప్రధాన కార్యదర్శి ఆర్నే పల్లి వెంకట్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ రంగస్థలం నటుడు అమర కృష్ణమూర్తి రాష్ట్ర రాష్ట్రీయతర పలు ప్రాంతాలలో ప్రదర్శన లిస్తూ ఎన్నోచోట్ల సన్మానాలు సత్కారాలు పొందుతూ వస్తున్న సమయములో విశాఖపట్నం కల్చరల్ అసోసియేషన్ వారు ' అభినవ శ్రీరామ' బిరుదు ప్రధానం చేశారు. అదేవిధంగా పార్వతీపురం దరి నర్సిపురం గ్రామంలో ఉత్తరాంధ్ర రంగస్థలం పౌరాణిక నాటక చక్రవర్తి బడే శ్రీరాములు నాయుడు వెండి కిరీటాన్ని బహుమతి గా ఇచ్చి సన్మాన సత్కారం అశేష ప్రేక్షకుల నడుమ బహుమతిగా అందించారు .ఇక రాష్ట్ర నలుమూలల శ్రీరామ శ్రీకృష్ణ అర్జున భవాని నక్షత్రాక పలు పాత్రలు ధరించి తన రాగాలాపనతో ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తూ ఆశేష జనవాహానికి తన గానామృతాన్ని అందిస్తూ వస్తున్నారు. కీర్తిశేషులు ప్రముఖ రంగస్థలం పౌరాణిక నాటక చక్రవర్తి నాటక కళా విశారద లలిత కళా వాచస్పతి బళ్ళారి రాఘవ అవార్డు గ్రహీత సువర్ణ కిరీటి విజేత అమర సత్యనారాయణ మాస్టారుకు స్వయాన అన్నయ్య కుమారుడు కృష్ణమూర్తి. చిన్నతనములో రంగస్థలంలో ప్రవేశించి హార్మోనియం వాయిస్తూ ఉదయభాస్కర నాట్య కళామండలి రామారావు మాస్టారు సమాజంలో లక్ష్మణ పాత్రతో పరిచయమై తన రంగస్థల జీవితాన్ని గడుపుతూ అనేకమంది సహచర నటులు ఏ వెంకటేశ్వరరావు కందుల గుణేశ్వరరావు ఏలూరు పైడిరాజు అప్పన్న తదితర అగ్ర నటుల సరసన నటిస్తూ వస్తూ న్నారు. మరి ఈ వర్తమాన నట గాయక శిఖామణి అమరపు కృష్ణమూర్తి మరెన్నో అవార్డులు రివార్డులు పొందాలని ఆకాంక్షిద్దాం.

## జడ్పీ పాఠశాల ఆట స్థలం ఆక్రమణకు గురవుతున్న పట్టించుకో లేని నాధుడే కరువాయే




**కొత్తవలస ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్) :** కొత్తవలస జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానమ ఆక్రములకు గురవుతుంది. ఈ పాఠశాల క్రీడామైదానం ఒకప్పుడు చూడ్డానికి సువిశాలంగా ఎంతో చక్కగా ఉండేది. ఇదే క్రీడా మైదానంలో ఎంతోమంది క్రీడాకారులు ఆటలు ఆడి మండల స్థాయి నుంచి జాతీయస్థాయిలో ఆడి పేరు ప్రఖ్యాతలు ఉద్యోగాలు కూడా సంపాదించరు. అయితే ఇప్పుడు రోజు రోజుకి ఆక్రమణకు గురవుతుంది ఇంత జరుగుతున్న పట్టించుకునే నాధుడే కోరువాయే సువిశాల మైదానాన్ని రోడ్డు ప్రక్కనే ఒక్కొక్కరుగా బడ్డీలు ఏర్పాటు చేసి ఆక్రమించుకుంటున్నారు మరోవైపు చెత్తాచెదారం వ్యర్థాలను వేసి దుర్వాసన కొడుతుంది. ఆటలాడే ఆట స్థలం ఆక్రమణకు అసాంఘిక కార్యక్రమాలకు అండగా మారింది. ఇలా చూస్తూ పోతే కొంతకాలానికి క్రీడా మైదానం ఎక్కడ అని అనుమానం వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమాలను తొలగించి మైదానం చుట్టూ ఒక ప్రహరీ నిర్మించినట్లయితే ఆక్రమణకు గురవ్వకుండా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**చీపురుపల్లి ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్) :** మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని శివాలయాలు ఆదివారం భక్తులతో కిటకిటలాడాయి. భక్తులంతా ఓంనమఃశివాయ పంచాక్షరీ మంత్రాన్ని జపించి తరించారు. ఆలయ పూజారులు ఘనంగా రుద్రాభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీ నీలఖంటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో భారీగా భక్తులు తెల్లవారు జామున నుంచే క్యూ లైన్లలో బారులు తీరారు. భక్తితో పూజలు నిర్వహించారు. అలాగే కొత్త అగ్రహారం, జి అగ్రహారం, ఆంజనేయపురం శివాలయాల్లో కూడా శివనామస్మరణతో భక్తులు బారులుతీరారు. మండలంలోని అలజంగి, మెట్టపల్లి, కర్లాం, నడిపల్లి గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# కొవ్వాడలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



## – సర్పంచు రఘు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు

**పూసపాటిరేగ, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే లోకం నాగ మాధవి జన్మదిన సందర్భంగా మండలంలోని కొవ్వాడ అగ్రహారం పంచాయతీలోని శివాలయ క్షేత్ర సన్నిధిలో స్థానిక సర్పంచ్, జనసేన నాయకుడు కోట్ల రఘు ప్రత్యేక కార్యక్రమాలను ఆదివారం రాత్రి నిర్వహించారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని, అదే విధంగా మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ కూటమి నాయకులతో కలిసి 1000 టెంకాయలతో రుద్రాభిషేకాలను నిర్వహించారు. అదేవిధంగా ఎమ్మెల్యే మాధవి జన్మదినాన్ని భారీ కేక్ కట్ చేసి కూటమి నాయకులతో కలిసి సంబరాలను నిర్వహించారు. అదే విధంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి నిండు నూరేళ్లు మరింత





ఆరోగ్యంగా ఉండాలని, నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవా, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే శక్తి కల్పించాలని ఆకాంక్షిస్తూ వేద పండితులతో ఆయుష్మ హోమాన్ని రెండున్నర గంటల పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి "బడ్జెట్" ఎంతో అనుకూలం

## ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



**భోగాపురం, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధి దిశగా వెళ్లేందుకు ఎంతో అనుకూలంగా ఉందని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, తెదేపా నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భోగాపురం మండలం పోలిపల్లి లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ–భవిష్యత్‌కు నాంది పలుకుతూ ఈ బడ్జెట్ ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఇది గణాంకాల పుస్తకం కాదని, కోట్లాదిమంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విజన్ డాక్యుమెంట్– మాటల కోసం కాకుండా ప్రగతి కోసం ఏర్పాటు చేసిన బడ్జెట్ ఇదన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దశ, దిశను చూపే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ను కూటమి ప్రభుత్వం రూపొందించడం జరిగిందని, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు వచ్చేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. బడుగు బలహీనవర్గాల అభివృద్దే లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, టూరిజం, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమం రంగాలను బలోపేతం చేసే విధంగా ఈ బడ్జెట్ ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రాధాన్యత ఇచ్చిందని, అన్ని వర్గాల సమగ్రాభివృద్దే లక్ష్యంగా రూ.3,32, 205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రిని, ఆర్థిక శాఖామంత్రిని అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# పట్టణంలో మాజీ ఎంపీ బెల్లాన పుట్టిన రోజు వేడుకలు




**చీపురుపల్లి ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ :** మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ జన్మదినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు వైసీపీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో భారీ కేక్ ను జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు మీసాల వరహాల నాయుడు, యువజన విభాగం అధ్యక్షులు బెల్లాన వంశీ కృష్ణ, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.

అనంతరం బైక్ ర్యాలీగా వెళ్లి కనకమహాలక్ష్మి అమ్మవారికి ఆలయంలోను, శివరాత్రి సందర్భంగా ఆ పరమశివుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాపూజీ వృధా ఆశ్రమంలో, సామాజిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పతివాడ రాజారావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాస్, చందక గురునాయుడు, రఘుమండ త్రినాధ్, పనస అప్పారావు, కంది పాపి నాయుడు, రేవల్ల సత్తిబాబు, ఇప్పిలి గోవింద, యస్.వి.జి. శ్రీను, అప్పికొండ అదిబాబు, మహంతి ఉమా, గెరడి రామదాసు, ముళ్ళు పైడిరాజు, కోరుకొండ దాలయ్య, కర్రోతు ప్రసాద్, గవిడి సురేష్, ప్రభాత్ కుమార్ పాల్గొన్నారు.

# ఓం శాంతి ఆశ్రమంలో ఘనంగా శివరాత్రి మహోత్సవాలు


**కొత్తవలస ., ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా కొత్తవలస మండలంలో మంగళ పాలెం. రామలింగాపురం. కొత్త శుంకరపాలెం. తుమ్మికాపల్లి . కుమ్మరి వీధి . డ్రైవర్స్ కాలనీ తదితర గ్రామాల్లో ఆదివారం తెల్లవారుజాము నుంచే శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో అర్చకులు రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.స్వామివారి ఆలయం వద్ద స్వామివారి కళ్యాణోత్సవం, ప్రత్యేక పూజలు మరియు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. అదేవిధంగా స్థానిక పట్టణంలో ఉన్న ఓం శాంతి ఆశ్రమంలో బ్రహ్మకుమారి రత్నకుమారి ఆధ్వర్యంలో శివరాత్రి పూజలు ప్రత్యేకంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ గొరపల్లి శివ. అడ్వకేట్ గొడుగుల మహేంద్ర. డాక్టర్ రాజు హాజరయ్యారు ఆశ్రమంలో ఉన్న శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం విద్యార్థినీలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండేటట్లు మరియు తమకు భగవంతుని సేవ చేసే అదృష్టాన్ని ఎల్లప్పుడూ కలిగించాలని, పరమేశ్వరుడిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు రత్నకుమారి కోరారు.



## కొట్యాడ బెహరా కాలేజీలో
## 10వ తరగతి విద్యార్థులకు ఉచిత పాలి టెక్నిక్ కోచింగ్

**లక్క వరపు కోట ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్) :** మండలం లోని కొత్యాడ గ్రామ కేంద్రం గా నడప బడుతున్న బెహరా పాలిటెక్నిక్ కళాశాల లో గ్రామీణ విద్యార్థుల కోసం పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ ట్రన్స్ టెస్ట్ రాసే విద్యార్థులకు ఉచిత కోచింగ్ ను ఏప్రిల్ 2 వ తేది నుంచి తమ కళాశాల లో నిపుణులు అయినా ఉపాధ్యాయులతో ప్రారంభిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ విజయ్ బెహరా తెలిపారు సామజిక సేవా దృక్పధం తో ఇటువంటి కార్యక్రమాలు కళాశాల తరుపున చేస్తున్నామని ఆమె తెలిపారు ఈ ఉచిత శిక్షణ లో ప్రభుత్వ ప్రవేటు పాఠశాలకు చెంది పాలిటెక్నికల్ కోర్స్ లో జాయిన్ అవ్వాలి అనుకునే ఏ విద్యార్థి అయినా ఈ ఉచిత కోచింగ్ లో జాయిన్ అవ్వొచ్చు అని ఆమె తెలిపారు తమ కొట్యాడపాలిటెక్నికల్ కళాశాల లో ఉత్తమ పాకల్టి ద్వారా అదునాతన లాబ్స్ లో గ్రామీణ వాతావరణం లో విలువలు తో కూడిన విద్యను అందిస్తున్నామని ఇప్పటికే ఇక్కడ సి ఏం ఈ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ ఉ ఎలక్ట్రానిక్స్ అలాగే సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచ్ లలో విద్యాబ్యాసం పూర్తి చేసుకున్న వారు ఉన్నత చదువులు పూర్తి చేసి మంచి ఉద్యోగాలు పొందారు అని ఆమె తెలిపారు. ఈ ఉచిత కోచింగ్ లో తమ పేర్లు రిజిస్టర్ చేసుకోదలచిన విద్యార్థులు 9 నుంచి సాయంత్రం 4 లోపు కొట్యాడ ఆఫీస్ సిబ్బంది ని సంప్రదించ వచ్చు అని అలాగే 9885106002 కి ఫోన్ చేసి నమోదు చేసుకోవచ్చు అన్నారు.

## మహాశివరాత్రి వేడుకల్లో
# పాల్గొన్న ప్రదీప్ నాయుడు, సిరమ్మ



**విజయనగరం టౌన్ (మేజర్ న్యూస్) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం చీపురుపల్లి నియోజకవర్గం లోని గరివిడి మండలంలోని తన అమ్మమ్మ, తాతయ్య పేరు మీద గల రతన్ చంద్ నగర్ సిరమ్మ లే అవుట్ నందు శివరాత్రి వేడుకల్లో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త గౌ!! శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గారి అల్లుడు, నెల్లిమర్ల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు ప్రదీప్ నాయుడు, కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొని స్వామివారిని దర్శించి, శివునికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించిన అనంతరం వారు తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సిరమ్మ మాట్లాడుతూ గత సంవత్సరం అలహాబాద్ కుంభ మేళా లో పాల్గొన్నాము. ఈ సంవత్సరం గరివిడిలోని రతన్ చంద్ నగర్ సిరమ్మ లేఅవుట్ లో గల మహాశివరాత్రి ఉత్సవంలో పాల్గొనడం నాకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానుఅని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బివిపురంలో అంగరంగ వైభ వంగా శివపార్వతుల పరిణయం

– యజ్ఞ యాగకర్త ఎస్‌విఎన్‌ఎల్ శర్మయాజి నేతృత్వంలో కళ్యాణం – కళ్యాణం జరిపించుకున్న బొత్స చక్రధర్, జగదీష్, దంపతులు





**గరుగుబిల్లి ,ఫిబ్రవరి15, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినము పురస్కరించుకుని మండల పరిధిలోని బురదవెంకటాపురం గ్రామంలోని శ్రీజగదీశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది.ఈసంద ర్భంగా విగ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, మండల మండపారాధనలు , కంకణధారణ, తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి.అనంతరం ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవమును వీరఘట్టశీకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగ కర్త అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్వి ఎల్ఎన్ శర్మ యాజి సంపూర్ణ పర్యవేక్షణలో రుత్వికులు నిర్వహించారు. శ్రీ జగదీశ్వరస్వామి ఆలయ ధర్మకర్తలు బొత్స చక్రధర్ దంపతులు, బొత్స జగదీష్ దంపతులుతోపాటు గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివ పార్వతుల కళ్యాణమును జరిపించుకున్నారు.అదే విధం గా కళ్యాణంలో పాల్గొన్న భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు.మహాశివరాత్రి పర్వదినశీ సందర్భంగా బొత్స చక్రధర్, బొత్స జగదీష్‌ల, ఆధ్వర్యంలో భారీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో బురదవెంకటాపురం గ్రామంతో పాటు పలు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించారు. సాయంకాలం గ్రామంలోని ఆయా వీధులలో మేళ తాళాలతో ఘనంగా స్వామి వారి తిరువీధి మహోత్సవమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స లక్ష్మి, గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బొత్స జోగి నాయుడు, మాజీ ఎంపిటిసి బొత్స భూలక్ష్మి, బొత్స శ్రీరాములునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో సిమెంటు రహదారులకు నిధులు మంజూరు

**– స్థానిక ఎంపీపీ ఉరిటి రామారావు వెల్లడి – నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి**

**– ప్రభుత్వ విప్ జగదీశ్వరికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీపీ రామారావు**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీలకు సిమెంట్ రహ దారులు మరియు పక్కా కాలువల నిర్మాణం నిమిత్తం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మంజూరు చేయ డం జరిగిందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు పేర్కొన్నారు.మండల పరిధిలోని మరుపెంట గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మరుపెంట గ్రామ పంచాయతీ పరిధిలోని మరు పెంట, తులసి రామినాయుడువలస గ్రామాల్లో సిమెంట్ రహదారులు మరియు పక్కా కాలువల నిర్మాణం నిమిత్తం దాదాపు 44 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయన్నారు. అదేవిధంగా కొంకడివరము గ్రామ పంచాయతీలో సిమెంటు రహదారులు పక్కా కాలువల నిర్మా ణం నిమిత్తం 14 లక్షల 40 వేల రూపాయలు, గొట్టివలస గ్రామ పంచాయతీకి సంబంధించి సిమెంట్ రహదారులు నిర్మాణం నిమిత్తం 16 లక్షల రూపాయల 40 వేల రూపా యలు మంజూరు అయ్యాయని ఎంపీపీ రామా రావు వెల్లడించారు. దళాయివలస పంచాయతీ పరిధిలో సిమెంట్ రహ దారులు నిర్మాణ నిమిత్తం తొమ్మిది లక్షల అరవై వేల రూపాయలు, కొత్తపల్లి పంచాయతీ పరిధిలో సిమ్మెంటు రహదారులు, పక్కా కాలువల నిర్మాణం నిమిత్తం 26 లక్షల 30 వేల రూపాయలు, ఉద్దవోలు గ్రామ పంచాయతీ పరిధిలో సిమెంట్ రహదారుల నిర్మాణం నిమిత్తం 11 లక్షల 50వేల రూపాయలు మంజూరు అయ్యా యన్నారు. రావుపల్లి గ్రామ పంచా యతీ పరిధిలో సిమెంట్ రహదారు ల నిమిత్తం 10 లక్షల రూపాయలు, బురదవెంక టాపురం గ్రామంలో సిమెంట్ రహదారుల నిర్మాణం నిమిత్తం 10 లక్షల రూపాయలు, చినగుడబ గ్రామ పంచాయతీ పరిధిలో సిమ్మెంటు రహదారుల నిర్మాణం నిమిత్తం 13 లక్షల 50వేల రూపాయలు,శివ్వాం గ్రామ పంచా యతీలో సిమెంట్ రహదారుల నిర్మాణం 12 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయన్నా రు.గరుగుబిల్లి పంచాయతీ పరిధిలో సిమెంట్ రహదారులు మరియు పక్కా కోళ్ల నిర్మాణం నిమిత్తం 25 లక్షలు నిధులు మంజూరు అయ్యా యని పేర్కొన్నారు.మండల పరిధి లోని ఆయా గ్రామ పంచాయతీల్లోని పలు వీధులలో సిమెంట్ రహదా రుల నిర్మాణము నిమిత్తం నిధులు మంజూరు చేయాలని గడిచిన కొద్ది నెల క్రితం కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని కోరడం జరిగిందన్నారు.ఈమేరకు మహా త్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మంజూరు చేయడం జరిగిందన్నారు.పలు గ్రామ పంచా యతీలలో సిమెంట్ రహదారుల నిర్మాణం నిమిత్తం నిధులు మంజూ రు చేయాలని కోరిన మీదట కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి నిధులు మంజూరు చేయడం పట్ల ఎంపీపీ ఉరిటి రామారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వెట్టి చాకిరి నిర్మూలన చట్టానికి 50 ఏళ్లు

– వివిసి జిల్లా కన్వీనర్ పీ.వేణుగోపాలరావు – పారమ్మ కొండ జాతరలో అవగాహన కార్యక్రమం




**పాచిపెంట, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** వెట్టి చాకిరి నిర్మూలన చట్టం 1976 సంవత్సరంలో అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం పారమ్మ కొండ జాతరలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వెట్టి విమోచన కూటమి జిల్లా కన్వీనర్ పి. వేణుగోపాలరావు నీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సాలూరు రూరల్ సీఐ తో పాటు పోలీసు సిబ్బంది, నీడ్ బృందం పాల్గొని ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించారు. జాతరకు భారీగా తరలివచ్చిన భక్తులకు, స్థానిక ప్రజలకు వెట్టి చాకిరి నిర్మూలన చట్టం ముఖ్య అంశాలు వివరించి, బలవంతపు శ్రమ, అప్పుల బానిసత్వం వంటి సమస్యలపై జాగ్రత్తలు సూచించారు. కార్యక్రమంలో భాగంగా చట్టానికి సంబంధించిన పాంప్లెట్లు విడుదల చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఎక్కడైనా వెట్టి చాకిరి వంటి ఘటనలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాజంలో బానిస కార్మిక వ్యవస్థ పూర్తిగా నిర్మూలన కావాలంటే ప్రజలందరూ చైతన్యవంతులై చట్టాలను గౌరవించాలని వక్తలు పిలుపునిచ్చారు.

పటిష్ట బందోబస్తు ఏర్పాటుతో

# ప్రశాంతంగా కొనసాగుతున్న మహాశివరాత్రి దర్శనాలు



**విజయనగరం టౌన్ (మేజర్ న్యూస్) :** విజయనగరం జిల్లాలో రామతీర్థం, పుణ్యగిరి మరియు సంగంతో పాటు జిల్లా వ్యాప్తంగా పలు శివాలయాల వద్ద భక్తులకు ఫిబ్రవరి 15న ఎటువంటి ఇబ్బంది కలగ కుండా, ఎక్కడా అవాంచనీయ సంఘటనలు జరగకుండా చేపట్టిన ముందస్తు చర్యలు, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు వలన మహాశివరాత్రి జాతర మహోత్సవాలు ప్రశాంతంగా కొనసాగుతున్నట్టు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. మహాశివరాత్రి జాతర మహోత్సవాలులో భక్తులు సులభతరంగా శివుడిని దర్శించుకొనే విధంగా క్యూలైన్లను ఏర్పాటు చేయడం, త్వరితగతిన భక్తులను వరుస క్రమంలో పంపేటట్లు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# గ్యాస్ లీకేజీ ఘటనపై జిల్లా యంత్రాంగం అప్రమత్తం

**అస్వస్థతకు గురైన ఏడుగురి పరిస్థితి నిలకడగా ఉంది**


**జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి**





**బలిజిపేట, ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ :** బలిజిపేట మండలం అంపావల్లిలో జరిగిన క్లోరిన్ గ్యాస్ లీకేజీ ఘటనపై జిల్లా యంత్రాంగం తక్షణమే అప్రమత్తం అయిందని, లీకేజీ ప్రభావంతో అస్వస్థతకు గురైన ఏడుగురిని వెంటనే ఆసుపత్రిలో చేర్పించి , వైద్యాన్ని అందించినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. ప్రస్తుతం అందరి ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదన్నారు. అంపావల్లిలో ఆదివారం మధ్యాహ్నం క్లోరిన్ గ్యాస్ లీకేజీ కావడంతో ఏడుగురు గ్రామస్థులు అస్వస్థతకు గురయ్యారన్నారు. గ్రామ సమీపంలోని గ్రామీణ నీటి సరఫరా పంప్ హౌస్‌లో నిల్వ ఉంచిన పాత క్లోరిన్ సిలిండర్ల నుంచి గ్యాస్ లీక్ అవ్వడమే ఈ ప్రమాదానికి కారణమని అధికారులు గుర్తించినట్లు చెప్పారు. పంప్ హౌస్‌కు దాదాపు 10 మీటర్ల దూరంలో ఉన్న ఇళ్లలో నివసించే వారు గ్యాస్ వాసన రావడంతో ఆయాసం, కళ్లు తిరగడం, గొంతు మంట, కొద్దిపాటి దగ్గు వంటి లక్షణాలతో ఇబ్బంది పడినట్లు చెప్పారు. మధ్యాహ్నం 1:30 గం.ల సమయంలో నలుగురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకోవడం జరిగిందని తెలిపారు. ఆ తర్వాత 3.00 గం.ల సమయంలో మరో ముగ్గురికి ?వైద్యాధికారి ఆక్సిజన్ అందించి, వైద్యం ప్రారంభించినట్లు చెప్పారు. ఒకే ఇంటిలో ముగ్గురితో పాటు మరో నలుగురు వేర్వేరు ఇళ్లకు చెందినవారు ఉన్నట్లు తెలిపారు. ?అస్వస్థతకు గురైన వారిలో బొండు సురేష్ (38), బొండు మురళీ కుమారి (55), రాగాల రాధ (37)లకు ఆక్సిజన్ స్థాయిలు తక్కువగా ఉండటంతో వైద్యులు తక్షణమే చికిత్స అందించి, ఆక్సిజన్ తో జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. మిగిలిన నలుగురిలో ఐ.కామేశ్వరి (35), బి.కుమారి (55), బి.సుధాకర్ (60), బి. లావణ్య స్వల్ప లక్షణాలతో చికిత్సకు రావడంతో స్థిరంగా ఉన్నట్లు చెప్పారు. అయినప్పటికీ మెరుగైన వైద్యం మరియు పరిశీలన కొరకు జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగిందని వివరించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. విజయ్ మోహన్ అంపావల్లి గ్రామానికి చేరుకొని, ఘటన పట్ల గ్రామస్తులతో మాట్లాడినట్లు తెలిపారు. ఎంపీడీఓ ఘటన పట్ల, కుటుంబాలకు పరిస్థితిని గ్రామస్తులకు వివరించినట్లు చెప్పారు. ప్రస్తుతం గ్రామంలో పరిస్థితి అదుపులోనే ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు.

# ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యం : జిల్లా ఎస్పీ మాధవరెడ్డి





**పాచిపెంట, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించడం ద్వారా భద్రతా వ్యవస్థ మరింత సమర్ధవంతంగా పనిచేస్తుందని, పారమ్మకొండ జాతర బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. ఆదివారం డ్రోన్ పర్యవేక్షణలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశిలించారు. మహా శివరాత్రి సందర్భంగా జిల్లాలోని ప్రధాన శివాలయాలతో పాటు చిన్న, పెద్ద ఆలయాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసారు. మహా శివరాత్రి పర్వదినం నేపద్యంలో పాచిపెంట మండలం, పారమ్మకొండ వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించేందుకు జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి పారమ్మకొండ సందర్శించారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, జనసమ్మర్థం నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందితో మాట్లాడి భద్రతా చర్యలపై సూచనలు ఇచ్చారు. భక్తుల భద్రత కోసం ఆధునిక సాంకేతికతను వినియోగించారు. భద్రతా ఏర్పాట్లపై ప్రత్యక్ష అవగాహన కోసం డ్రోన్‌ను ఎగర వేయించి, వివిధ ప్రాంతాల్లో పోలీసుల మోహరింపు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలను సమీక్షించారు. డ్రోన్ ద్వారా లభించిన దృశ్యాల ఆధారంగా ఎక్కడైనా లోపాలు ఉన్నాయా అనే అంశాన్ని పరిశీలించి, అవసరమైన మార్పులు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా జనసామర్థ్యం ఉన్న ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని నియమించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రముఖ శైవ క్షేత్రాలు, దేవాలయాల నందు కూడా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి, భక్తులకు శు లభంగా, ప్రశాంతంగా మహాశివుని దర్శన భాగ్యం కలిగేలా అన్ని సదుపాయాలను ఏర్పాటు చేశి, నిరంతరం అధికారులు సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటుగా పార్వతీపురం ఏఎస్పీ మనీషా రెడ్డి, సాలూరు రూరల్ సిఐ రామకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# పారమ్మ కొండకు పోటెత్తిన భక్తులు

**– శివనామస్మరణతో హోరెత్తిన శైవక్షేత్రాలు – అధిక సంఖ్యలో మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**పాచిపెంట,ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పారమ్మ కొండపై జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం నాడు ఎన్నడూ లేని విదంగా వేలాది మంది భక్తులు విచ్చేసి శివనామ స్మరణతో అమ్మవారి దర్శనం కోసం కొండపైకి వెళ్లి దర్శనం చేసుకున్నారు.చాలామంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. కరుణించమ్మా పారమ్మ తల్లీ అంటూ భక్తులు అమ్మ వారిని కోర్కెలు కోరుతూ మొక్కులు తీర్చు కున్నారు. సత్యసాయి భక్తులు, సనాతన ధర్మ పరిషత్తు కమిటీ సభ్యులు భక్తులకు వసతి సౌకర్యములు ఏర్పాటు చేశారు. సుమారు 1880 పైబడి ఉన్న మెట్లను భక్తులు ఎక్కి శ్రీ పారమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. భక్తుల సౌకర్యార్థము రవాణా శాఖ 50 ఆర్టీసీ సంస్థ బస్సులను ఏర్పాటు చేసింది. భక్తులు రాకపోకలకు అంతరాయం లేకుండా ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు సమకూర్చారు.పారమ్మ కొండకు భక్తులుపోటెత్తారు. వచ్చేతెలుగు సంవత్సరం ఉగాది నుంచి జిల్లా, రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పార్వతీ పరమేశ్వరులను మొక్కుకున్నారు.ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.కొండ పైకి ఎక్కే భక్తులు కు త్రాగు నీరు సర పరా చేశారు. కొండ కింద భాగం లో భక్తులు కు అన్నప్రసాదాలు తయారు చేసి అందించారు.అలాగే మండలంలో గల సుమారు 18 శివాలయాలలో భక్తులు తెల్లవారుజాము రెండు గంటల నుంచి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. జిల్లాలో పాచిపెంట మండలంలోని అతిపెద్ద పారమకొండ జాతర ఘనంగా నిర్వహించారు.ఆంధ్రా –ఒడిస్సా రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. భక్తిశ్రద్ధలతో పార్వతి పరమేశ్వరులను పూజించారు. పారమ్మ కొండ పైకి ఎక్కే భక్తులు సౌకర్యార్థం విజయనగరం జిల్లా,పార్వతీపురం మన్యం జిల్లా నుంచే కాకుండా విశాఖపట్నం,శ్రీకాకుళం జిల్లాల నుంచి ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసి భక్తులు తరలిశీచారు. పాచిపెంట మండలం పెద్ద చీపురు వలస గిరిజన గ్రామానికి దగ్గర్లో ఉన్న పారమ్మ కొండపై పారమ్మ తల్లి వెలసి 2 వేల సంవత్సరాలు అయింది. నాటి నుంచి కొలిచే భక్తులకు కొంగు బంగారమైన పారమ్మ తల్లిని భక్తితో పూజించేవారిని కరుణించే అమ్మ వారు.బుధవారం నాడు మహాశివరాత్రి సందర్భంగా భక్తులంతా కరుణిచమ్మా.., కాపాడమ్మా అంటూ నినాదాలు చేస్తూ సుమారు 1800 మెట్లు కొండపైకి ఎక్కి పారమ్మ తల్లిని దర్శించుకున్నారు. కష్టపడి కొండపై ఎక్కిన భక్తులు తల్లిని దర్శించుకున్న వెంటనే వారి కష్టాలు మరిచిపోతారు.పారమ్మ తల్లి సన్నిధిలో తలనీలాలు సమర్పించుకున్నారు.జాతరకు 50వేల మందికి పైగా భక్తులు విచ్చేసినట్టు ఆలయ కమిటీ సభ్యులు చెబుతున్నారు. భక్తులు పూజలు నిర్వహించి తరించారు. కొండ దిగువుభాగాన అన్న సమారాధన నిర్వహించారు. సుమారు పదివేల మందికి పైగా భక్తులకు సరిపడ అన్న ప్రసాదం తయారుచేసి పంపిణీ చేపట్టారు. కొండపైకి మెట్లు పైనుంచి ఎక్కే ముందుగా భక్తులు విగ్నేశ్వరుడును దర్శనం చేసుకొని కాలినడకన ప్రారంభిస్తారు.తరువాత పాండవుల గుహ వరకు సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయడంతో అంతవరకు ద్విచక్ర వాహనాలతో వచ్చి అక్కడ నుంచి కాలినడకన కొండ ఎక్కారు. అక్కడ పూజలు నిర్వహించి విఘ్నేశ్వరుని,సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని, దర్శించుకుని పూజలు నిర్వహించారు. తర్వాత కొండపై భాగానికి ఎక్కి అమ్మవారిని దర్శించుకున్నారు. గతంలో పగలు రాత్రి కొండ పై బాగానికి నడిచే భక్తులు చక్కగా పార్వతీ పరమేశ్వరలును దర్శించుకునేవారు. గత కొన్నేళ్లుగా భద్రతా దృష్ట్యా పోలీసుల ఆదేశాల మేరకు సాయంత్రం ఏడు గంటల లోపు కొండపైకి భక్తులను ఎక్కకుండా నిలిపివేస్తున్నారు.కారణంగా పారమ్మ కొండ కమిటీకి వచ్చే ఆదాయానికి గండి పడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే గతంలో కంటే ఈ ఏడాది భక్తులకు రహదారి నిర్మాణం తో పాటు బస్సులు సదుపాయం కల్పించారు. ఇటువంటి ఇబ్బందులు కలగలేదని భక్తులు విలేకరులకు తెలియజేశారు.


**శివానామస్మరణ తో హోరెత్తిన ఆలయాలు :**

మహాపర్వదినంగా చూసే మహా శివరాత్రి కావడం వలన చాలా మంది భక్తులు ముందు గా నవగ్రహాలు పూజలు చేసి పాలాభిషేకం చేసి పూజలు నిర్వహించి న తరువాత శివాలయాలు దర్శించారు. మండలం లో 18 శివాలయాలు కూడా భక్తులు తో పోటెత్తాయి.తెల్లవారు జాము 3 గంటలనుంచి భక్తులు ఆలయాలు దగ్గర క్యూ కట్టారు. మంచాడవలస, పాంచాలి, పాచిపెంట, కర్రివలస, గురువునాయుడు పేట, తాడూరు తదితర గ్రామాలలో శివాలయాలు వద్ద పలు రకాల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆరించారు.

**ఎస్ పీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు :**

పారమకొండ జాతర పోలీస్ బందోబస్తు నడుమ ప్రశాంతంగా జరిగింది. జిల్లా సూపరెండెంట్ పోలీస్ మాధవరెడ్డి స్వయంగా భక్తులు కష్ట సుఖాలు అడిగి తెలుసు కున్నారు.ఏ ఎస్ పీ,సాలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ,పాచిపెంట ఎస్సై లాలా అర్జున్ ఆధ్వర్యంలో జాతరను విజయవంతం చేసారు. భక్తుల భద్రతా దృష్ట్యా 10 మంది ఎస్ ఐ లు,130 మంది పోలీసులను బందోబస్తు ఏర్పాటు చేశారు.



# శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో నంది విగ్రహ వార్షికోత్సవం

గరుగుబిల్లి, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలోని నంది విగ్రహ పంచమ వార్షికోత్సవ కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు.శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో నంది విగ్రహం ఏర్పాటు చేసి అయిదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం వార్షికోత్సవ వేడుకలను కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నంది విగ్రహంకు మామిడి తోరణాలు, పూలదండలతో ప్రత్యేకంగా అలంకరించారు.నంది విగ్రహము వార్షికోత్సవం సందర్భంగా శ్రీషిరిడి సాయిబాబా ఆలయ అర్చకులు నల్లకాంతం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి.నంది విగ్రహ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు పాలాభిషేకం కార్యక్రమమును నిర్వహించారు.నంది విగ్రహ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ప్రత్యేక ప్రసాదమును పంపిణీ చేశారు.